15.4.1994 శుక్రవారం, 12 పేజీలు, సంచిక: 65, సంచిక: 15, విక్రయధర: రు. 2.00 లు

జిల్లా టైమ్స్

స్థాపకుడు: నెల్లూరు వెంకటరామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

నోరూరించే ఆంధ్రా భోజనానికి
హోటల్ నాగార్జున
పాంటీబజారు-టైనగర్,
మద్రాసు-17.
phone 445239

కాపులు కాన్షీరాం వలలో చిక్కుతారా?

రాష్ట్ర రాజకీయాలలో బహుజన సమాజ్ పార్టీ దావానల వీరువలె ప్రాకిపోతున్నది. సందడి, ఆర్భాటం లేకుండా నిశ్శబ్దంగా వారు రానున్న ఎన్నికలకు తమ పార్టీని బలోపేతం చేసుకుంటున్నారు.

టిఎన్‌పి ప్రారంభం చాలా సంచలనాత్మకంగా వున్న విషయం తెలిసిందే. హైదరాబాదు సభ, ఆ తర్వాత విజయవాడలో శ్రీ కత్తి పద్మారావుపాటి ప్రవేశోత్సవాలు చాలా రభసలతో జరిగాయి. పత్రికా ప్రకటనలతో రాష్ట్రం హోరెత్తి పోయింది. అయితే ఈ ఆర్భాటం వల్ల పార్టీకి లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని పరిశీలకులు పెచ్చరించడంతో కాన్షీరాం బోక్యం చేసుకొని పరిస్థితి సర్దిపెట్టారు. సభలు, ప్రకటనల కంటే పార్టీపట్ల వివిధ

> ముద్రగడ
> పెద్ద గొడవే
> చేసేట్లున్నాడు!

వర్గాల ప్రజలను, నాయకులను ఆకర్షింప జేయడం ప్రధానమన్న వ్యూహం అనుసరిస్తున్నారిప్పుడు.

కాన్షీరాం దృష్టి ఎక్కువగా కాపు కులస్తులపై వుంది. రాష్ట్రంలో అత్యధిక జన సంఖ్య కల్గిన కాపులు ఇటు కాంగ్రెస్, అటు తెలుగుదేశం పార్టీలు రెండింటి పట్ల అసంతృప్తులై వున్నారు. కాంగ్రెస్‌లో తమకు పదవులు, ప్రాముఖ్యం రాలేదని ఆక్రోశం; తెలుగు దేశంలో తమ వారిని అణచివేస్తున్నారన్న ఆవేదన వారిని కలచివేస్తున్నాయి. చిరంజీవి పార్టీ పెరతాడని వారు చాలా ఆశగా ఎదురు చూశారు. అది నిజం కాలేదు. ఎటుపోవాలో, ఎవర్ని సమర్థించాలో తెలియని అయోమయంలో వున్నారు వారిప్పుడు. కాపులు ఐక్యంగా వ్యవహరించగల్గితే విశాఖ నుంచి నెల్లూరు వరకు కోస్తా జిల్లాలలో వారి

(పాగవ 8 పేజీలో

జెండావీధి హత్యలో అసెంబ్లీ రాజకీయాలు?

నెల్లూరు జెండావీధిలో 10 తేది ఆదివారం సాయంత్రం మజీద్ (22) అనే యువకుడ్ని గొర్లతో నరికి చంపారు. మామూలు పరిస్థితుల్లో అయితే అది చాలా ఆప్రధాన దుర్ఘటన. మజీద్ ఉదయగిరి వాసి. రెండేళ్ల నుంచి జెండావీధిలో వుంటున్నాడు. బంగారు పని వృత్తి; అల్లరి చిల్లర రౌడీయిజం వ్యావృత్తి. ఒకటి రెండు కొట్లాటల కేసుల్లో ముద్దాయి. అతడి చావును పాత కక్షల క్రిందనో, రౌడీ ముఠాల ఘర్షణ క్రిందనో తేల్చిపారేసి వుండాలి. కాని అది జరగడం లేదు. ఈ హత్యకు అసెంబ్లీ రాజకీయాల రంగు పులుముతున్నారు; సంచలన చర్చనీయాంశంగా మారుస్తున్నారు.

హతుడైన మజీద్ - షమ్మా అనే తెలుగుదేశం వాదికి అనుచరుడు. జెండావీధిలో మాగుంట యువసేన, సింహపురి మైనారిటీస్ యూనియన్ వంటి సంస్థలు పెట్టి, వాటి ఆసరాతో వెలుగులోకి వస్తున్న అమీర్ అనే మరొక యువకుడికి, షమ్మాకి ఘర్షణలున్నాయి. అమీర్‌కు మంచి అండ వుండడం, స్థానికంగా బలం కల్గిన వాడు కావడంతో షమ్మాని అణచి వేసేందుకు ప్రయత్నిస్తుండే

> పోలీసు నిజాయితీ
> నిరూపణ కావాలి!

వారట. ఆ ప్రయత్నంలో భాగంగా మొన్న 5 తేది షమ్మాని పోలీసులు ఏదో సాకు చెప్పి, స్టేషన్‌కు తీసుక వెళ్లి, లాకప్‌లో వున్న ముద్దాయి పై ఆత్యాచారం చేశారనే కేసు పెట్టి చితకకొట్టి పంపించారు. లాకప్

క్రాగన 8 పేజీలో

Phones 28977

Dr. C. V. RAMAN
College of Sciences

PRE - EAMCET

APRIL 18 నుండి ప్రారంభం
(45 రోజులు మాత్రమే)

జూనియర్ ఇంటర్ పాసైన విద్యార్థులకు
EAMCET ను దృష్టిలో
వుంచుకొని మొదటి సంవత్సరం సిలబస్
బోధించబడును.

పూర్తివివరములకు
ఆఫీసునందు సంప్రదించండి

FOUNDATION COURSE

A Special two month
preparatory Course for

S.S.C. STUDENTS

Seeking Admission into
Intermediate Course

FROM APRIL 15th

FOR DETAILS CONTACT OUR OFFICE

AT SARASWATHI NAGAR
DARGAMITTA,
NELLORE - 524 003.

——యాజమాన్యం

కోట్లు ఖర్చయినా మార్కెట్ ఇక్కట్లు తప్పవా?

కొత్త కూరగాయల మార్కెట్‌పైన పటారం, లోన లొటారం అన్నట్లు తయారైంది!



కాలు కదపను నందులేని ఇరుకులో నెల్లూరు పౌరులకు నరకం చూపిస్తున్న పాత మార్కెట్

నెల్లూరు పౌరులను కూరగాయల మార్కెట్ల శాపం ఇప్పటిప్పుడే వదిలేట్లు లేదు. వెనుకటి జన్మలో చేసిన పాపమేలి అదే వదలకుండా పీడిస్తున్నదని; కట్టి కుదుపుతున్నది.

ఏసి కూరగాయల మార్కెట్ అవస్థలెలు వింటిమో ఏ నెల్లూరీయుడికీ ప్రత్యేకంగా వర్ణించి చెప్పవసరం లేదు. సంచి పట్టుకొని అక్కడకు వెళ్ళి-మనం ఎంత అనాగరికంగా ప్రతుకుతున్నామో చెప్పకుండానే అర్థమై పోతుంది. 50 వేల జనాభాను దృష్టిలో పెట్టుకొని స్వర్గీయ ఎస్ సుబ్బారెడ్డి కట్టించిన మార్కెట్ అది. ఐదు లక్షలకు జన సంఖ్య పెరిగినా అదొక్కటే గతిగా వుంది. కాలు కదపను నందు వుండదు. ఎక్కడ చూసినా చెత్తా, చెదారం; కుళ్ళిన కూరగాయల కంపు; వందల పరుగు వందెం; ఆవులు, బర్రెలకు అదే స్థిర ఆహారమైపోయింది. ఇరుకు సందుల్లో ఎక్కడ చూసినా ఈగలు, దోమలు, పందికొక్కులు, ఎలుకలు, పిల్లులు, కుక్కలు, పందులు, ఆవులు, బర్రెలు, మనుషులు అందరూ కలిసి మెలిసి ఒకే చోట ఒకే సమయంలో ఒకే పనిలో నిమగ్నమై వుంటారు. ఇంతకంటే అనాగరికత ఇంకేమి వుంటుంది?

ఈ దుస్థితిని చూసి చలించిన మాజీ ముఖ్యమంత్రి కావటంతో అక్కడికి వెళ్ళటం లేదు. ఇంకా ఎన్నాళ్ళు ఈ అవస్థలు పడాలో తెలియక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఈ అవస్థలకు ముగింపు పలకాలని ఎన్నో ఏళ్ళుగా ఎన్నో ఉద్యమాలు జరిగాయి. ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, ప్రదర్శనలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు జరిగాయి. ఎన్నో వినతి పత్రాలు, విజ్ఞాపనలు, అర్జీలు, ఫిర్యాదులు అధికారులకు అందాయి. ఎన్నో వాగ్దానాలు, హామీలు, ఆశ్వాసనలు, ఆదేశాలు, ఉత్తర్వులు, ఉత్తరాలు, ప్రకటనలు, ప్రతిపాదనలు, ప్రణాళికలు, ప్రాజెక్టులు, ప్రతిపాదనలు, ప్రతిపాదనలు, ప్రతిపాదనల

గాట్ గోతిలో భారత్

ఈ సంపాదకీయం పాఠకులు చదివే సమయానికి భారతదేశం "గాట్" ఒప్పందం పై సంతకం పెట్టేసి వుంటుంది. భవిష్యత్‌లో భారతదేశం వాణిజ్యపరంగా, పారిశ్రామికంగా అభ్యున్నతి సాధించడానికి ఈ ఒప్పందంలో సభ్యత్వం అవసరమని సభ్యులు ఎంత నొక్కి చెప్తున్నప్పటికీ, దానిపట్ల ప్రజలలో భయందోళనలు తగ్గడం లేదు. ఇంకొక ప్రక్క సిద్ధాంత పరంగా సమాంతర రేఖలైన బిజెపి, కమ్యూనిస్టు పార్టీలు ఒకటిగా కలసి, ఏక గొంతుకతో గాట్ భారతకు ఎప్పటికీ వరం కాదని, అది మన భవిష్యత్‌ను దిగ్రమింగే భూతమని జనాన్ని భయపెడుతున్నాయి. ఎంతటి ప్రజా వ్యతిరేకత వ్యక్తమైనా పి.వి. ప్రభుత్వం కృత నిశ్చయంతో, దృఢ చిత్తంతో తాను నమ్మిన పద్ధతులలోనే నిర్ణయాలు తీసుకున్నది. ప్రభుత్వాలకు ఆ మాత్రం ఆత్మవిశ్వాసం, స్వయం నిర్ణయ స్వేచ్ఛ వుండాల్సిందే కాని, 80 కోట్ల మంది ప్రజల భవిష్యత్‌తో ముడిపడిన ఈ సమస్య పట్ల ఏక పక్షంగా వ్యవహరించడమే అనంతర్పై కల్గిస్తున్నది.

కేవలం సిపిఎం, బిజెపి నాయకులే కాదు - పూర్తిగా అగ్రదేశాల జేబు సంస్థలైన ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు సైతం భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను గాట్ పరిరక్షించలేదని అభిప్రాయ పడుతున్నాయి. ప్రపంచ బ్యాంకు ఒక ప్రకటన చేస్తూ వ్యవసాయ రంగాన్ని అత్యంత పటిష్టంగా రక్షించు కుంటున్న ఐరోపాదేశాలు, బియ్యం దిగుమతులు నిషేధించిన జపాన్, కొరియా దేశాలు మాత్రమే దీనివల్ల లాభపడతాయని అభిప్రాయ పడింది. ఆసియా అభివృద్ధి బ్యాంకు మరింత వివరంగా నివేదిక రూపొందించి, భారత్ దీనివల్ల కేవలం అర శాతం మాత్రమే స్థూల జాతియోత్పత్తిని పెంచుకోగల్గు తుందని, అదే సమయంలో దారిద్ర్య నిర్మూలన పథకాలు, నిరుద్యోగ నిర్మూలన పథకాలు దెబ్బ తిని పోతాయని హెచ్చరించింది. 30 శాతం పైగా ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన వున్న ఈ దేశంలో గాట్ వల్ల పేదరికం మరింత పెరగ గలదన్న భయాన్ని వ్యక్తం చేసిందా బ్యాంకు నివేదిక.

ఈ పరిస్థితులలో భారతదేశం గాట్ వ్యవహారం పై సంతకం చేయడమంటే తెలిసి తెలిసి గోతిలో పడడమే అవుతుంది కదా! ఆ ఒప్పందం లోని భాగంలోని పేటెంట్ హక్కులు, మందుల ధరలు, విత్తనాల సమస్య, చౌక డిపోల పై వత్తిడి, సబ్సిడీల రద్దు వంటి చిక్కు సమస్యలతోనే జనం హడలి చస్తుంటే, ఇప్పుడు తాజాగా అమెరికా, కెనడా, జర్మనీ, ఇంగ్లండ్ వంటి దేశాలు దానిలో కార్మిక ప్రమాణాలు, సామాజిక కాంశాలు, పర్యావరణ పెచ్చరికలను చొప్పిస్తున్నాయి. ఈ మూడూ ఒప్పందంలో చేరితే భారత్ వంటి దేశాలలోని పరిశ్రమలు రాత్రికి రాత్రి మూత పడి పోతాయి. పొగ ఎక్కువగా వస్తుందనీ, కార్మికులకు చాలినంత జీతాలివ్వడం లేదనీ, కాశ్మీర్‌లో మానవ హక్కులు హరించుక పోతున్నాయనీ, అడవులు నరికెస్తున్నారనీ పాకు చూపి మన వంటి దేశాల నుంచి ఏ వస్తువూ ఎగుమతి కాకుండా నిలిపి వేసే దుర్మార్గమైన హక్కు వారికి సంక్రమిస్తుంది. అట్టి జరిగితే ప్రపంచం యావత్తూ పది పదిపేసు అగ్రదేశాల చెప్పుల క్రింద తేళ్ల వలె, కట్టు బానిసల వలె పడి వుండాలి. ఉరుగ్వే రాజధాని మరకేష్‌లో జరుగుతున్న తుది సమావేశంలో మన వాణిజ్య మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఈ విషయమై చాలా కఠిన పదాలతో, ఆవేశ పూరితమైన ప్రసంగం చేశారు. వీటిని వప్పుకోము అని హుంకరించారు. కాని ఆయన ఆవేదన, ఆక్రోశం అరణ్య రోదన అయ్యేట్లున్నాయి.

ఏది ఏమైనా గాట్ గండం ఇక తప్పించు కోవడం మన తరం కాదు. ఆ భూతం మనపైన పడి పోయినట్లే లెక్క. మనం చేయవలసిందల్లా దాని నుంచి ఎంత తక్కువ నష్టంతో గట్టెక్కగల మన్న మార్గాన్వేషణే. రైతుల హక్కుల పరిరక్షణకు, ముందుల ధరలు అసూహ్యంగా పెరగకుండా నివారించడానికి, విత్తనాల స్వేచ్ఛా విక్రయానికి, చౌక డిపోల కొనసాగింపుకు సరైన శాసనాల ద్వారా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం పార్లమెంట్‌కు హామీ ఇచ్చింది. ఆ శాసనాల రూపకల్పన సత్వరం జరగాలి. అగ్రదేశాల కూటమి కుట్రలకు బలై పోతున్న వర్ధమాన దేశాల ప్రజలను రక్షించడానికి వివిధ దేశాధినేతలను వప్పించి, పటిష్టమైన సంఘం ఏర్పరచి వత్తిడి తీసుకొని రావాలి. ఈ కృషిలో భారత్ ముందు నిల్చి, తృతీయ ప్రపంచ దేశాలకు మార్గదర్శకత్వం నెరపగల్గితే కొంత ఉపశమనం కల్గుతుంది.

జిమ్మీరైతు

ఇంకెంత కాలం ఇంకొకరి దయాధర్మాల దుర్గతి?

బడుగు వర్గాల ప్రజల బాగుకు వుద్దేశించిన పథకాల అమలు ఏదో పెద్ద గొప్పగా వివిధ పార్టీలు, నాయకులు చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నది. అధికారంలోకి వచ్చిన ఏ పార్టీ, ఏ నాయకుడు కూడా అణగారిన ప్రజానీకపు నిజమైన అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపడం లేదు. అమలులో వుండే పథకాలు ఏవైనా పేద ప్రజల కనీస మనుగడను వుద్దేశించినవే తప్ప, వారికి సామాజికంగా, ఆర్థికంగా అభ్యున్నతి కల్పించివి కావు. బక్కచిక్కిన వాడు ఇటు చావకుండా, అటు బ్రతక కుండా సబ్సిడీ బియ్యం తిన్పించి, జనతా వస్త్రం కట్టించి, కాళ్లు చాపు పరుకుంటే గోడ తగిలే విశాలమైన ఇళ్లు కట్టించి, కళ్ల నీళ్లు తుడుస్తున్నారు. వీటిలో ఏ పథకమూ బడుగు ప్రజానీకం జీవితంలో నిజమైన వెలుగు తెచ్చేది కాదు. పై పెచ్చు వీటి వల్ల ఆ వర్గాల వారు అగ్రవర్ణాల వారి పై ఆధారపడి బ్రతికే బానిస మానసిక స్థితి నుంచి బయట పడలేక పోతున్నారు.

కనీస జీవనానికి కనా కష్టంగా పోరాడే దుస్థితిని పరిదిద్ది, అణగారిన ప్రజలు తమ నిజమైన, న్యాయమైన, హక్కుల కోసం సంఘర్షించి పరిస్థితి ఏర్పడడం లేదు. బ్రతకడానికి ఇంకొకరి దయాధర్మాల మీద ఆధారపడే దుర్గతి తప్పించు కొని, సమాజంలో గౌరవ ప్రదమైన గుర్తింపు, స్థానం పొందేందుకు కృషి జరగడం లేదు. జాతీయ సంపద, అవకాశాలలో తమ వంతు వాటాను ముందాగా అందుకునే నిజమైన అభివృద్ధి దిశ వైపు వారినెవరూ నడిపించడం లేదు.

జనవాణి

పై పెచ్చు బడుగు వర్గాలకు ఇప్పుడు చేసేది చాలా ఎక్కువవుట్లు, తామేదో త్యాగం చేసి వారికి ఇస్తున్నట్లు డంబాలు పల్కుతున్నారు నాయకులు. కాపులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఇంకా ఏమి కావాలట వీళ్లకి" అని విసుగు ప్రదర్శించారు మన ముఖ్యమంత్రి విజయ భాస్కర రెడ్డి ఒక ప్రకటనలో! వచ్చే ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవి బడుగు వర్గాలకు త్యాగం చేయడానికైనా సిద్ధమేనని ఆయనే ఇంకొకసారి అన్నారు. త్యాగమంటే తనదైన హక్కు భుక్తాన్ని, హక్కు లేని వారికి ఇవ్వడం. రాజకీయ పదవులు ఇటువంటి వారికి ఎప్పుడు హక్కు భుక్తమైనాయి? బడుగు వర్గాలకు ఆ హక్కు ఎప్పుడు లేకుండా పోయింది? త్యాగం చేయడానికి ఆయనెవరు? ఎందుకంత అహంకారం?

ఏ రాజకీయ పార్టీ అయినా ఇప్పుడు చేయవలసింది బడుగు వర్గాల ప్రజల నిజమైన అభ్యుదయం; వారికి సామాజిక వ్యాయం; వారికి రాజకీయ ప్రాధాన్యత; వారికి సమాన అవకాశాల కల్పన; వారికి జాతీయ సంపదలో సక్రమమైన వాటా! ఏ పార్టీ ఏ నాయకుడు ఈ నిజమైన ప్రగతికి మనసా, వాచా, కర్మణా కృషి చేస్తున్నారు? అంతటి చిత్తశుద్ధి ఎవరిలో వుంది?

- గ్రిద్దలూరు సుందర రామయ్య
మాజీ ఎమ్మెల్యే
ఫైరరాబాదు

కొరవ 8 పేజీలో

14.4.1944
పేజీలు 6, వెల 0-1-6

ఏడుకొండలవాడా - వెంకట రమణా

"యేడు కొండలవాడా యింకబ్రదుకనా చేదుకో చేదుకో" అని మునేటి ముతకా మోకాళ్లు బట్టుకొని యేడుకొండలు ఎక్కి వెంకటేశ్వరుని సన్నిధికి చేరేవారు యీనాటి దాకా. ఇహ ఆ బాధ తీరిపోయింది. యుద్ధం అగితే గిగితే, బస్ సర్వీస్ వేస్తే గిస్తే, మనం అవిశ్రాంత వుంటే గింటే, ఈ ఘణంలో వెళ్లి ఘణంలో రావచ్చు -

యుద్ధానికి ముందు కొండ యిత్త 2600 అడుగులు ; ఇప్పుడా గుడ అంతేలేండి! మోకాళ్లు బట్టుకొని నడిచి ఎక్కినా, డోలీల్లో నర వాహనాల మీద సవారి చేసినా దేవుని మీద పద్మాల సన్నిధికి నిఖరంగా 5 1/2 మైళ్ల దూరం వుంది సర్వే గొల్లుకొల్ల ప్రకారం.

ఇప్పుడు దేవాలయ కమిటి



వారు 6 లక్షలు ఖర్చు జేసి మోటారుకార్లు, బస్సులు, వాయువేగ మనే వేగాలతో పరిగెత్తడానికి 27 అడుగుల వెడల్పు, 11 1/2 మైళ్ల పొడుగున ఒక కొత్త రోడ్డు నిర్మించారు. "చుట్టయినాసులువైన దారిన బొమ్మని" ఘనత వహించిన గవర్నరు శ్రీమాన్ హోప్ దొరగారు సపత్నీకంగా విచ్చేసి స్వస్తిశ్రీ తారణ, చైత్ర బహుళ విదియ సోమవారము స్వాతి నక్షత్రయుక్త పుష్కరాంశమున అంటే ఏప్రిలు 10 తేదిన యీరథ్రా ప్రారంభోత్సవమును తన బంగారు కైప్రవ హస్తంతో జరిపి పిండా దేముణ్ణి, పిండా మత్స్యి పునీతం జేసి చరితార్థుడైనాడు. అంతేగాదు తన వంత కారులో గవర్నరు వధూవరులు కొత్త రోడ్డుమీద కొండమీద దేముని సన్నిధికి ప్రథమ యాత్రజేసి దేవుని మన్ననలందారు. వీరు తలనీలా లివ్వలేదు, పంగ నామాలు బెట్టలేదు, కొబ్బరి పూసలు ధరించలేదు, రథించి పలాని పని జేయించుకోలేదు, కాని భక్త కోటిలో మాత్రం జమపడ్డారు.

1 1/2 లక్ష క్రయం జేసి వెండి రథం, 2 1/2 లక్ష వెలగల సువర్ణమయ రత్న ఖచిత కిరీటం, ఆపార మస్తకం మణిమయ భూషణాదులు, కావలసినన్ని గ్రామాలు, లెక్కకు మించిన

50 ఏళ్ళ క్రితం ఈవారం

ఆస్తిపాస్తులు, వెయ్యి మంది నౌకర్లు, 87 గురు కుప్ప దోగులు. వేల కొలది కూటికి లేని సామాన్య ప్రజలు, దొంగలు, తోడుబోతులు, అబద్దాల్రు, కలిగి ధన ధాన్య భోగభాగ్యాలతో తులదూగుతూ అడుగెత్తి క్రింద బెట్టకుండా యింత కామటం నరుపుతున్నావంటే " కలి వెంకటనాయకా " అన్నది సార్థకం జేశావయా!

నెల్లూరు ముచ్చట్లు

పాటూరు సుబ్బరామయ్య అప్పిలు

"ఒక రివాల్వరు స్వంతదారుకు తెలియకుండా" ఆ రివాల్వరుతో యిరవై జరిపిన బూనికి స్వంతదారు యిలా బాధ్యుడుగాదో, అదే విధంగా ప్రెస్సు యజమానికి తెలియకుండా, యివరో రాజద్రోహకరమగు కాగితాలు అచ్చు వేసుకున్న దానికి ప్రెస్సు యజమాని బాధ్యుడు గాజాలరు" అని శెనమ్ జడ్జి గారు తీర్పు చెప్పి ప్రెస్సును వాపసు యిచ్చివేశారు.

కొరవ 10 వ పేజీలో

ఎనిమిది కోట్ల ఆదాయంలో ఏడు కోట్లు జీతభత్యాలకే చెల్లు!

ఎందుకింక మనకీ మునిసిపాలిటీ?

నెల్లూరు మునిసిపాలిటి మాతన సంవత్సర (94-95) బడ్జెట్ రూపు కల్పన జరిగింది. మునిసిపల్ కౌన్సిల్ ఫుంచె బడ్జెట్‌కు ప్రారాష్ట్ర వివర అభివృద్ధి కార్యక్రమాల ఎంపికలో కౌన్సిలర్లు ఇతర ప్రజా ప్రతినిధుల ప్రమేయంపై చర్చ వుంటుంది. అధికారుల రాజ్యం కాబట్టి అంతా వారి ఇష్టమే. చర్చలు, సంప్రదింపులు వుండవు. అందువల్లే దీనిపై ప్రజలకు ఆసక్తి వుండదు.

మునిసిపాలిటీలో జీతాలకే రజ్జులు లేవన్న ప్రచారం వుంది. గత సంవత్సరం జమా ఖర్చులు చూస్తే ఆ పరిస్థితి స్పష్టంగా కన్పిస్తుంది. మొత్తం 8 కోట్ల 24 లక్షలా 56వేల ఆదాయం వస్తే, 5కోట్ల 87 లక్షలు (70.38శాతం) జీతాలు, పెన్షన్‌లకు; కోటి 60 లక్షలు (19.18 శాతం) రోడ్లు, డ్రైన్లు కొళాయిల వంటి వాటి నిర్వహణకు సరిపోయింది. ఇట్లా మొత్తం ఆదాయంలో90 శాతం జీత భత్యాలకు ఖర్చయిపోతే అభివృద్ధికి ఇక మిగిలిదేముంది? జెకొరెడ్డి, తనకు వచ్చిన అపెండ్రిగ్రాంట్ క్రింద మునిసిపాలిటీకి ఇచ్చిన 46 లక్షలు, వర్షాభావ పరిస్థితుల క్రింద ప్రభుత్వం ఇచ్చిన 20 లక్షలు, సైక్లోన్ గ్రాంట్ 10 లక్షలు, ఆత్మకూరు బస్టాండు స్థలం అమ్మగా వచ్చిన 10 లక్షలు మాత్రం కొత్త పనులకు వెచ్చించారు. ఇంత పెద్ద టౌన్‌మీద ఆ రజ్జుతో తగినట్లు ఆదాయం పెరగక పోవడమే ఈ పరిస్థితికి కారణం కావచ్చు. మునిసిపల్ ఆదాయం వరకే చూస్తే గతచిన 93-94క్ష, రానున్న 94-95 క పెద్ద లేడా కన్పడడం లేదు. తహసీల్ ఆదాయపు అంచనా 8 కోట్ల 76 లక్షలు. గత ఏడాది కంటే అది కేవలం 52 లక్షలు ఎక్కువ; సాధారణ వ్యయం 8 కోట్ల 11 లక్షలు. గత ఏడాది కంటె ఇది 61 లక్షలు అధికం. అంటే ఆదాయం తగిఖర్చు ఖర్చు పెరిగిందన్నమాట. దీన్నిబట్టి జరగనున్న సంవత్సరంలో మునిసిపాలిటి పరిస్థితి, గతంలో కంటె అధ్వాన్నంగా వుంటుందన్నమాట.

> జెకె తెచ్చిన ఐదు కోట్లే అభివృద్ధి వుందన్పిస్తున్నాయి!

అయితే బడ్జెట్‌లో సంబంధం లేని ఇతర ఆదాయం ఈ ఏడాది ఐదున్నర కోట్లవరకు వచ్చే అవకాశం వుండడమే నెల్లూరు పౌరులు సంతోషించ వలసిన విషయం.

కేంద్ర ప్రభుత్వం పరిసరాల అభివృద్ధి పథకం క్రింద 3కోట్ల 30 లక్షలు నెల్లూరు మునిసిపాలిటికి మంజూరు చేసింది. చేపల మార్కెట్ పునర్నిర్మాణానికి రెండుకోట్ల పథకం మంజూరు చేసి ఈ ఏడాది 65 లక్షలు విడుదల చేసింది. ఇవి రెండూ ఎమ్మెల్యే శ్రీ జెకొరెడ్డి పాధించుకొని వచ్చిన నిధులు. మునిసిపాలిటీలో ఎప్పుడుగినా, ఏ పనిచేయమన్నా భారీ గల్లాపెట్టె చూపించడంతో విసిగి పోయిన జెకొరెడ్డి కొతితే కుంభ స్థలాన్నే కొట్టాలన్న పంతంతో, ఒకటికి పదిసార్లు ధిల్లీ వెళ్లి ఈ నిధులు మంజూరు చేయించుకొని వచ్చారు. పరిసరాల అభివృద్ధి పథకం నిధులు సైతం ఈ ఏడాదే ఖర్చు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు. మురికి వాడలలో రోడ్లు, లైట్లు, డ్రైన్లు, పౌర పౌకర్య భవనాలు నిర్మించాలి. ఈ నిధులను ఒక ప్రణాళిక ప్రకారం సద్వినియోగం చేస్తే టౌన్ రూపురేఖలే మార్చవచ్చు. కమిషనర్ గారు తన బడ్జెట్‌లో ఈ నిధులను ఎక్కడెక్కడ ఖర్చు చేయబోయేది నిర్ణయించ లేదు. అందువల్ల వాటి రూప కల్పనకు ముందుగా జెకొరెడ్డి వంటి ఎమ్మెల్యేలు, టౌన్‌లోని ముఖ్యమైన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాసంఘాలతో చర్చ జరిపించి, సలహాలు స్వీకరిస్తే ఈ పథకాన్ని సద్వినియోగం చేయవచ్చు.

మరొక ప్రధాన పథకం చేపల మార్కెట్ పునర్నిర్మాణం. జంతు వధ శాలలను ఆధునికరించడానికి కేంద్ర

కొరవ 11 పేజీలో



ఐకో చెన్నెస్ నెల్లనూరు రామచంద్రా రెడ్డికి "ఆర్డర్ ఆఫ్ లయన్ ఆఫ్ సెనగల్" అనే అంతర్జాతీయ అవార్డును బహూకరిస్తున్న సెనగల్ దేశపు మంత్రి; ప్రక్కన కేంద్ర మంత్రులు బలరాం జక్కర్, ఎద్వర్డ్ షెలిర్ తదితరులు

కళ్లముందు సంఘటనలే కథల రూపం దాల్చాయి!

పాఠకులారా! యువర్ అటెన్షన్ ప్లీజ్! ఇప్పటికి మూడు కథా సంపుటాలను వెలువరించిన చావగల యువ రచయితగా శ్రీ పోట్లూరు సుబ్రహ్మణ్యం అందరికీ సుపరిచితుడే. తెలిసిన పరిసరాలను, జరిగే వాస్తవాలను, జీవిత నగ్న సత్యాలను ఇతెప్పుత్తాలుగా ఎన్నుకొని కథలు వ్రాస్తున్న సుబ్రహ్మణ్యం ఇప్పుడు నాల్గవ కథల సంపుటిని అందరి ఎదుట ఆవిష్కరించారు. ఈ పర్యాయం వివిధ ఆఫీసుల వాతావరణాన్ని ఎన్నుకొని తన రచనా శిల్ప విన్యాసాలను ప్రదర్శించారు. రచయిత ఒక రెవిన్యూ ఉద్యోగి అయి కూడా దాపరికం లేకుండా రెవిన్యూ ఆఫీసుల్లోనూ, ఇతర ఆఫీసుల్లోనూ విచ్చలవిడిగా విహారం చేస్తున్న అవినీతి, నిరంకుశత్వం, అధికార దుర్వినియోగం, ఆశ్రిత పక్షపాతం, ఉద్యోగులపై అఘాయిత్యం, చాడీకోరుతనం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వీటన్నింటితో నిండిన కల్లోలిత వ్యవస్థ మీది ముసుగు తొలగించి, వీటి నిజ రూపాన్ని తన కథల్లో పెల్లుబికించాడు. ఉద్యోగస్తుల్లో

గ్రంథసమీక్ష

యువర్ అటెన్షన్ ప్లీజ్

రచయిత

పోట్లూరు సుబ్రహ్మణ్యం

సమీక్షకుడు

గిద్దలూరు గోపాలరావు

ప్రతులకు

మహధర్ పబ్లికేషన్స్

పూలతోట వీధి,
కోవూరు - నెల్లూరు జిల్లా

వెల రూ. 40/-

ఆత్మగతమైన విమర్శకు ప్రేరణనిచ్చే విధంగా కథల గమనం సాగించారు. ఇందులో పదకొండు కథలున్నాయి.

కొరవ 11 పేజీలో

ఆత్మకూరు బస్టాండు దరిద్రం వదలిపోతూంది!

తాము పదవి బాధ్యతలు స్వీకరించాక ఆర్టీసీ రీజియన్ సాధించిన ప్రగతి, లాభనష్టాలు, అదనపు సౌకర్యాలను 12 తేది విలేకరులకు వివరించారు సింహపురి రీజియన్ చైర్మన్ శ్రీ చెలికం శంకరరెడ్డి. చెప్పిన పనులన్నీ తన పదవి కాలంలో పూర్తయితే శంకరరెడ్డి పదవి పార్థకమయినట్లే!

పెళ్లి తరవాత ఎరకెగని సమస్యగా వుండిన ఆత్మకూరు బస్టాండ్‌లో కోటి 66 లక్షలు ఖర్చు పెట్టి అత్యాధునికమైన బస్‌స్టేషన్ నిర్మించనున్నారు. దీనికోసం ఎకరా 18 సెంట్ల స్థలాన్ని 50 లక్షలు వెచ్చించి మునిసిపాలిటి నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారాయన. ప్రక్కనే వున్న రైల్వే శాఖకు చెందిన 20 సెంట్ల స్థలాన్ని వారుకోన అనుమతి కూడా పొందారట. కొత్త బస్‌స్టేషన్‌లో సమస్త హంగులతోపాటు 14 ప్లాట్ ఫారాలు, రెండు క్యాంటీన్లు, పెద్ద వెయిటింగ్ హాల్ నిర్మిస్తారట. 30 బస్సులు ఒకేసారి వచ్చి వెళ్లవచ్చుంటున్నారు. నిర్మాణపు పనులను 15 తేది మొదలెట్టారు. కాబట్టి 14 తేది నుండి ఆత్మకూరు బస్టాండును బంద్ చేసేస్తున్నారు. అక్కడి నుండి కదిలే బస్సుల కోసం మూడు పాయింట్లు పెట్టారు. అక్కడ షెల్టర్లు, మంచి నీటి సౌకర్యం, లైట్లు వంటివి మునిసిపాలిటీ ఏర్పాటు చేసింది. రైల్వే గూడ్సు షెడ్డు వద్ద గల షెల్టర్ నుండి నెల్లూరు ఒకటవ డిపో, ఆత్మకూరు, కావలి డిపోలకు చెందిన ఎ.ఎస్. పేట, చెన్నూరు, మర్రిపాడు, దామవరం, దగదర్తి, బుచ్చి, రంగ సముద్రం, కొన్నవాడ, కావలి, ఆత్మకూరు బస్సులు బయలు చేరుతాయి. ఆత్మకూరు బస్టాండ్ పక్కగా వెళ్లే బైపాస్ రోడ్డు మీద నిర్మించిన షెల్టర్ నుండి రెండవ డిపోకు సంబంధించిన రూట్‌లోని అల్లూరు, రామతీర్థం, వూటుకూరు, మైపాడు, ముదివర్తి, కొత్త కోడూరు బస్సులు వెళ్తాయి. కడప, పామూరు, విజయపురం, ప్రొద్దుటూరు, కొండాపురం బస్సులు ఇక నుంచి ఆర్టీసీ బస్ స్టాండ్ నుండే కదులుతాయి. ఈ మార్పుల వల్ల కొన్ని రోజులు ప్రజలకు తిప్పలు తప్పవు. అప్పటి వరకు ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఒక కంట్రోలర్‌ను నియమించి వచ్చేపోయే బస్సుల గురించి ప్రజలకు చెబితే బాగుంటుంది.

ఈ ఆర్థిక సంవత్సరంలో

కొరవ 10 పేజీలో

నెల్లూరు సంగతులు

కావలెను

గూడూరు దగ్గరలో నర్సరీ పర్యవేక్షించుటకు B.Sc., (Ag) Graduate అనుభవమున్నవారు కావలెను. దరఖాస్తు చేయు అడ్రసు

నందన నర్సరీ
176- త్యాగరాజ వీధి
గూడూరు - 524 101
నెల్లూరు జిల్లా Phone : 21542



రాయప్రోలు జయంతి సభలో డాక్టర్ కొత్తపల్లి వీరభద్ర రావుకు సత్కారం అందజేస్తున్న జమీన్‌రైతు మేనేజరు తూపిలి వనమాలి, డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి; ఎడమ చివర వర్తమాన సమాజం బివి నరసింహులు

ఆధునిక కవిత్వంలో పాండిత్యం లేదు!

- రాయప్రోలు జయంతి సభలో కొత్తపల్లి

జమీన్‌రైతు జీవ ప్రదాత నెల్లూరు శ్రీరామమూర్తి గారు గత సంవత్సరం షుర్భల్ రాయప్రోలు సుబ్బారావు జయంతి దగ్గరుండి జరిపించారు. అప్పటికాయన ఆరోగ్యం బాగాలేదు. అయితే చాలా కాలం నుంచి వుండిన కోరికను తీర్చుకోవడం కోసం ఓపికగా ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాదికి ఆయన లేరు. నమ్మ నిచ్ఛగించని ఆ నిజాన్ని జీర్ణం చేసుకోవడం సాధ్యం కావడం లేదు. కాని తప్పదు కదా!

తన చిన్ననాట తనకు సాహితీ సుగంధం, తెలుగు భాషా పరిమళాలను సంక్రమింపజేసిన అపర సరస్వతి, కవయిత్రి, రామాయణ భారత, భాగవతాలను అర్ధరాత్రి నిద్రలేపి అడిగినా అనర్గళంగా అప్పచెప్పగల అద్భుత ప్రజ్ఞాధురీణురాలు స్వర్గీయ పెనుబల్లి జయలక్ష్మమ్మ పేర ఒక సాహితీ సభ నిర్వహించాలని రామమూర్తిగారి అభిలాష. అందుకు రాయప్రోలు కంటే సముచితు లెవరున్నారని బెజవాడ గోపాలరెడ్డిగారు సూచించడంతో ఆ కోరిక తీరింది. తన తర్వాత కూడా ఆ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలన్న ఉత్సుకతతో ఆయన ఒక నిధిని కూడా ఏర్పరచారు. బాధ్యత వర్తమాన సమాజాన్ని స్వీకరించ మన్నారు. తదనుగుణంగా సమాజం మొన్న ఏప్రెల్ 10 తేది టౌన్‌హాల్‌లో రాయప్రోలు జయంతి జరిపింది. ప్రఖ్యాత సాహితీ వేత్త డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు సన్మానం స్వీకరించారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షించారు.

రాయప్రోలు ప్రవేశంతో తెలుగు సాహిత్యంలో ఆధునికతకు పునాదులు పడ్డాయని, పాత సాంప్రదాయాలు వదలక పోయినా కొత్త వరవడిని ఆవిష్కరించారని అన్నారు గోపాలరెడ్డిగారు. విశ్వవిద్యాలయాలలో తొలి తెలుగు ప్రొఫెసర్ రాయప్రోలు వారే. 1914 ప్రాంతంలో ఆయనకు మా తండ్రి బుచ్చిరెడ్డిపాళెంలో సన్మానం చేశారు. అప్పట్లోనే జమీన్‌రైతు వెంకట్రామానాయుడు, పొణకా కనకమ్మ వంటి వారితో సంబంధాలేర్పడ్డాయి. ఆయన రచన ఒక గ్రంథానికి పరిచయ వాక్యాలు వ్రాసే భాగ్యం కల్గినందుకు ఈ నాటికీ నాకు గర్వంగా వుంది అన్నారు గోపాల రెడ్డిగారు.

వీరభద్రరావు గారు, రాయప్రోలు, గురజాడల మధ్య పోలికను ప్రస్తావించారు. ఇద్దరి ప్రతిభలో పోలిక వుంది; తేడా కూడా వుంది. గురజాడ అప్పారావు గారు చనిపోయిన తర్వాత బ్రతికారు. కన్యాశుల్కం రచయితగానే అందరికీ తెలుసు కాని, అంత కంటే ఆయన భావకవి. ఆయన కాలం నాటికి జాతీయోద్యమం లేదుకాబట్టి, ఆయన కవిత్వంలో దానికి అంత ప్రాధాన్యత లేదు. రాయప్రోలు జాతీయోద్యమంలో

కొరవ 7 పేజీలో



పాడుబడిన బంగళాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్న చందంగా వుంది రాపూరు ఉద్యోగుల పరిస్థితి. బ్రిటిషుకాలం వారు కట్టిన భవనాలు కూలేందుకు సిద్ధంగా వుండడంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ పనిచేస్తున్నారు రాపూరులోని సబ్ ట్రెజరి, సబ్ రిజిష్టార్, ఎమ్మార్వో కార్యాలయోద్యోగులు. ఒకే కాంపౌండ్‌లో వున్నాయి. గోడలకు ప్లాస్టరింగ్ లేక పోవడంతో పాత సున్నంలో పట్టు తప్పి ఇటుకలు వూడి పడి పోతున్నాయి. స్లాబు అయితే ఇన్‌స్టాల్‌మెంట్ల రూపంలో అప్పుడప్పుడు ఉద్యోగుల పైన విరుచుక పడి హడలెత్తిస్తున్నది.

నాలుగు చినుకులు పడిన దినాల్లో నీళ్లన్నీ సబ్ రిజిష్టార్ ఆఫీసులోనే వుంటున్నాయట. దీనివల్ల విలువైన పత్రాలన్నీ నాశనమై పోతున్నాయి. ఈ కార్యాలయంలోని ఉద్యోగులు లబోదిబో మంటూ ఎన్నో సార్లు రోడ్లు భవనాల శాఖ అధికారులను మరమ్మత్తులు చేయించమని వేడుకొన్నారట. ప్రజల కోసం ఖర్చు పెట్టనే నిధులు లేవు; మరి వుద్యోగుల కోసం ఎక్కడి నుండి తెస్తామని సరిపెట్టు కొన్నట్లున్నారు ఆర్ అండ్ బి శాఖ వారు.

జిల్లావార్తలు

డాక్టర్ల బదలీతో సమస్య పరిష్కారం కాదు

ఇటీవల అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ల పనితీరు పై పత్రికల్లో వచ్చిన వార్తలకు జిల్లా వైద్యాధికారి స్పందించారు. ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ ఎస్.వి.ఎస్. ప్రసాద్‌ను సరసారాఘుపేటకు బదలీ చేసారు. లేడీ డాక్టర్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఇన్‌ఛార్జి డాక్టరుగా కొడవలూరు పి.హెచ్.సి.లో పనిచేస్తున్న జి.బి.పి. కృష్ణమూర్తిని నియమించారు. అల్లూరు ఆసుపత్రి 22 పడకలు కలిగిన 4 మండలాల ప్రజలకు ఏకైక ఆసుపత్రి. ఒకే ఒక్క డాక్టర్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బీదబిక్కి జనం వైద్యాన్ని కొనలేక అల్లాడి పోతున్నారు. జిల్లా వైద్యాధికారి ఒకసారి అల్లూరు వచ్చి పరిస్థితి పరిశీలించి సమస్యను పరిష్కరిస్తే ప్రజలు పది కాలాల పాటు పేరు చెప్పుకొంటారు.

కంటి తుడుపుగా పాసుపుస్తకాల పంపిణీ!

రైతుల ప్రయోజనాలు ఆశించి

కొరవ 7 పేజీలో

నెల్లూరు జిల్లా పాల ఉత్పత్తిదారులందరకు

ఉగాది శుభాకాంక్షలు

1994 - 95 సంవత్సరములో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘములకు, సభ్యులకు జిల్లా పాలక మండలి కల్పించనున్న రాయితీలు, సదుపాయాలు, ప్రోత్సాహకములు.

1. 1.5.94 నుండి గేదెపాల ధర 1 కేజి వెన్న శాతము 91 నుంచి 95 నకు హెచ్చింపు. ఆవుపాల ధర రూ. 41 నుండి 43 లకు హెచ్చింపు
2. పాల ఉత్పత్తిదారులందరికీ భీమా సౌకర్యము
3. ఇక పై ఏర్పాటు చేసే ప్రతి మహిళా సొసైటీకి రూ. 2000/- లు రాయితీ.
4. అన్ని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలకి ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం రూ. 2500/- లు నగదు చెల్లింపు.
5. 11.4.94 నుండి నూతనముగా నిర్మించనున్న పాల ఉత్పత్తిదారుల సహకార సంఘముల భవనములకు రూ. 5000/- లు నగదు సహాయం.
6. పాల సేకరణ కేంద్రముల నుండి రోడ్ పాయింట్‌కు పాలను రవాణా చేయుటకు చార్జీలు హెచ్చింపు.
7. పాలకేంద్రములకు యిచ్చు కమీషన్ హెచ్చింపు.
8. పశువుల దాణా పై కిలో ఒక్కింటికి 50 పైసలు సబ్సిడీ.
9. పాల సొసైటీల పరిధిలో పశువులకు 50 శాతం సబ్సిడీ పై మందుల సరఫరా.
10. పాల ఉత్పత్తిదారుల సహకార పరిధిలోని మెంబర్లకు సంకరజాతి పశువుల నిమిత్తం రూ. 2000/- లు వడ్డీలేని ఋణ సహాయము.
11. వేసవిలో ఎక్కువ పాలను సరఫరా చేసిన సొసైటీలకు ప్రోత్సాహక నగదు.

సర్వదా మీ సేవలో
బెజవాడ సురేష్ రెడ్డి, ఛైర్మన్
నెల్లూరు జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం, నెల్లూరు

పాలక మండలి సభ్యులు

1. చెన్నారెడ్డి రామకృష్ణారెడ్డి
2. చిల్లకూరు సుధీర్ రెడ్డి
3. అన్నంరెడ్డి వరదా రెడ్డి
4. జలదంకి మధుసూదన రెడ్డి
5. పోలిరెడ్డి రవీంద్ర రెడ్డి
6. తూమాటి శివశంకర రెడ్డి
7. అడపాల రాధాకృష్ణారెడ్డి
8. దివి చెంచురామయ్య
9. బడే తిరుపతి రెడ్డి
10. మేకపాటి మాలకొండ రాయుడు
11. అత్తులూరు శ్రీనివాసులు నాయుడు

నెల్లూరు నుబ్బులు

విశ్లేషకుడు

రంగాగారికి విగ్రహం

ఆచార్య రంగాగారి విగ్రహాన్ని ఆయన స్వస్థలం నిమ్రాలలో ఆవిష్కరించారు. జీవితకాలంలోని పుట్టినవూరులోని విగ్రహ ప్రతిష్టపన ఎంతటి అరుదైన గౌరవమో చెప్పనవసరం లేదు. అరవయ్యేళ్లకు పైబడిన సుదీర్ఘ ప్రజా జీవితంలో సేవా త్యాగాలు తప్ప, కలలో, వూహలో కూడా పదవి కాంక్ష స్పర్శ చింతన చేయని అదర్శమూర్తి. సమకాలీన రాజకీయాలలో దైవసమానుడు ఆచార్యరంగా గారు జమీన్‌రైతుకు తల్లి, తండ్రి, గురువు దైవం ఆయన. ఆ మహామాన్విత వ్యక్తికి మనసారా అభినందనలు అందజేస్తున్నాము.

మంత్రులు

దేమ్మర్ల మంత్రి శ్రీ కలికి యానాది రెడ్డి 12 తేది వచ్చారు; ఈ రోజు తిరిగి వెళ్తున్నారు. కావలిలోని మకామంతా.

* * *

ఇర్ల మంత్రి శ్రీ పసల పెంచలయ్య 12 తేది వచ్చారు. నాయుడుపేట, సూళ్లూరుపేట, తడ, దొరవారి సత్రం మండలాల్లో మంచి ఎండల్లో పూరూరు తిరుగుతున్నారు. రేపు (16 తేది) సూళ్లూరుపేట నుంచే చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కుతారు.

పెళ్లకూరు అమెరికా యాత్ర

ఛైర్మన్ శ్రీ పెళ్లకూరు రామచంద్రా రెడ్డి 18 తేది అమెరికా వెళ్తున్నారు. వారం రోజులు పర్యటన.

రామచంద్రా రెడ్డి గారికి ఈ పదవి పదేళ్ల క్రితం వచ్చి వుంటే బాగా అనుభవించి వుండేవారు.

వక్ఫ్ ఛేర్మన్‌గా హైదర్

నెల్లూరు జిల్లా వక్ఫ్ కమిటీ ఛేర్మన్‌గా అలీహక్ హాజీ మహమ్మద్ హైదర్ నియమి తులైనారు. కూరగాయల మార్కెట్ షేక్ మొహయుద్దీన్ ఉపాధ్యక్షుడుగా ఎంపికైనారు. ఆపోలో నజీరుద్దిన్ అహమ్మద్, హాజీ సయ్యద్ సందాని భాషా (మాజీ కౌన్సిలర్), షేక్ హుమయూన్ భాషా (అల్లూరు) సయద్ జిలాని భాషా (గూడూరు), సయ్యద్ మొగల్ హుమయూన్ బేగ్ (కావలి), షేక్ భాజా మొహిద్దిన్ (ఉదయగిరి), షేక్ భాజా మొహియుద్దిన్ (ఆత్మకూరు), సయ్యద్ జిలాని భాషా (నాయుడుపేట) సభ్యులుగా నియమితులైనారు.

హైదర్ టౌన్‌లోని ముస్లింలలో అత్యంత గౌరవనీయుడు, సంస్కారి. సుదీర్ఘ ప్రజా జీవితంలో పదవుల కోసం ఎప్పుడూ ప్రాకులాడని నిజాయితీ పరుడు. వక్ఫ్ బోర్డు అనేది పెద్ద కందిరీగల తుట్టె. దాన్ని కదిలించడం అందరికీ అలివయ్యే పని కాదు. హైదర్ చాలా కష్ట పడవలసి వుంటుంది; విమర్శలు భరించ వలసి వస్తుంది.

రూరల్ డిఎస్‌పి

నెల్లూరు రూరల్ డిఎస్‌పిగా శ్రీ డివిఎస్ మూర్తి నియమితులైనారు. మూర్తి గారు నెల్లూరుకు పాత కాపు. టౌన్‌లో, రూరల్‌లో, ఎస్‌బిలో చాలా కాలం నుంచి ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్నారు. డిఎస్‌పిగా ఇప్పుడే ప్రమోషన్; ఇది ప్రథమ నియామకం.

మూర్తి సౌమ్యుడు, శాంత స్వభావి. ఇన్నేళ్ల నుంచి నెల్లూరులో వున్నా ఎప్పుడూ వివాదాలెరుగని అధికారి.

మిష్టరీగా వున్న యువతి ఆత్మహత్య!

నెల్లూరు, వేదాయపాళెం సెంటర్‌లో నాలుగు రోజుల క్రితం ఒక ముప్పైయేళ్ల వివాహిత యువతి వళ్లు కాలి చనిపోయి నట్లు తెలుస్తుంది. స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారి భార్య అట ఆమె. రాత్రి సమయంలో ఇంటి మిద్దెమీద వళ్లంతా మంటలతో కేకలు పెడుతున్నప్పుడు మట్టు ప్రక్కలవారు చూసినట్లున్నారు. కాని రిస్క్ ఎందుకొవలసి వస్తుందని ఎవరూ ఆమె సహాయానికి వెళ్లినట్లు లేదు. ఆమె అక్కడే అరుస్తూనే చనిపోయిందట. తెల్లవారి 11 గంటల వరకు శవం అక్కడే ఎండలో పడిలేసి, ఆ తర్వాత గుట్టు చప్పుడు కాకుండా దహనం చేశారట. పోలీసు దృష్టికి పోకుండా జాగ్రత్త పడినట్లున్నారు.

ఆమెది ఆత్మహత్యా ?హత్యా? ఆత్మహత్య అయితే మిద్దెపైన, అందరికీ కన్పించేట్లు అరుస్తుంటే ఇంట్లోని వారు రక్షించడానికి ఎందుకు ప్రయత్నించలేదు? ఎందువల్ల ఆస్పత్రికి తీసుక వెళ్లలేదు? పోలీసు రిపోర్టు ఇవ్వకుండా దాచిపెట్ట వలసిన అగత్యం ఏమి వచ్చింది? హత్య అయితే కారణం ఏమిటి? డిఎస్‌పి గారు విచారించి నిజానిజాలు నిర్ధారణ చేయడం అవసరం.

రామాయణ ప్రశస్తి

వర్తమాన సమాజం ఆధ్వర్యంలో 21 తేది టౌన్ హాలులో రామాయణ ప్రశస్తి జరుగుతూంది. పెదవలి, స్వామి ప్రణవానంద భారతి కుమార్ "సుందర రాముడు" అనే అంశం పై ప్రసంగిస్తారు. 22 తేది శ్రీ అమృత వాక్కుల శేష కుమార్ "భవభూతి మహావీర చరిత్ర" అనే అంశం పై మాట్లాడుతారు. ఇద్దరు వక్తలనూ శ్రీ దుగ్గెట్టి వెంకట రమణయ్య సన్మానిస్తారు.



డయాబెటిస్ క్లినిక్ నూతన భవనానికి తన కుమార్తె శ్వేత రిబ్బన్ కటింగ్ చేయిస్తున్న డాక్టర్ సత్యనారాయణ మూర్తి

పిడబ్ల్యుడి ఎస్ఇ

నెల్లూరు పిడబ్ల్యుడి సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ రాఘవేంద్ర రావు బదలీ అయ్యారు. గూడూరు ఎస్ఇ శ్రీ రాఘవ రావు నెల్లూరులో నియమితులైనారు.

డిఇటి బదలీ

నెల్లూరు టెలికాం డిస్ట్రిక్ట్ ఇంజనీరు శ్రీ శివశంకరరెడ్డి హైదరాబాదుకు బదలీ అయ్యారు. బంగాలు నుంచి శ్రీ వి. మునిశేఖర్ ఇక్కడ నియమితులైనారు.

డిఇటిలు ఎవరున్నా ఒకటే, నెల్లూరు టెలిఫోన్లు బాగుచేయడం, పనిచేయించడం వారి తరం కాదు.

నీటి మట్టం

నెల్లూరు చెరువు	15.7 అ
సర్వేపల్లి రిజర్వాయరు	8.1 అ
కనిగిరి రిజర్వాయరు	16.0 అ

నెల్లూరు బజారు

మొలగొలుకులు

9672 (పాతవి)	4,400/-
9674 (కొత్తవి)	3,200/-
9672 (పాతవి)	4,000/-
9672 (కొత్తవి)	3,000/-
ఐ.ఆర్. 20 (కొత్తవి)	2,600/-
ఐ.ఆర్. 64 (కొత్తవి)	2,700/-
5656	2,700/-
బియ్యం బస్తా (70 కేజీలు)	580/-
బంగారు సవర (8 గ్రా)	4,480/-
వెండి (10 గ్రా)	72/-

జిల్లా వార్తలు

7 పేజీ కొరవ

రాపూరులో చీప్ లిక్కర్

గత నెల రోజులుగా రాపూరు పరిసర ప్రాంతాల్లో చీప్ లిక్కర్ పొంగి ప్రవహిస్తుంది. తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం పొందవచ్చున్న దురాశతో రాపూరు యువకులు ఈ వ్యాపారాన్ని మొదలెట్టారు. మండలంలోని గోనుపల్లి, గుండవోలు, పెనుబర్తి, ఓబులాయపల్లి, రాంకూరు గ్రామాల్లో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయల్లా సాగిపోతుంది. ఎక్సైజ్ శాఖాధికారులకు మామూళ్లు ముట్ట చెపుతుండడంతో వాళ్లు మౌనం పహస్తున్నారు. తెలుగు గంగ నష్టపరిహారం పొందిన గ్రామాల్లో చీప్ లిక్కర్ వరదల్లె ప్రవహిస్తుంది. జిల్లా యంత్రాంగం మాటల్లో గాక చేతల్లో చేవ చూపించకుంటే నష్ట పరిహారం పొందిన పలువురు చీప్ లిక్కరోళ్ళ సర్వం ధారబోసిన ఆశ్చర్య పోనక్కర్లేదు.

పొదుపులక్ష్మిలో కావలి మండలం ఫస్టు!

పొదుపు లక్ష్మి పథకంలో జిల్లాలో అగ్రగామిగా కావలి మండలం నిలిచింది. మండలంలోని 19 పంచాయితీలలోని 5,980 మంది మహిళలు 17 గ్రూపులుగా చేరి 5 లక్షల 38 వేల 76 రూపాయలు పొదుపు చేసి ప్రథమస్థానంలో నిలిచారు. అన్నగారిపాళెం పంచాయితీలో 895 మంది 29 గ్రూపులుగా చేరి అత్యధిక మొత్తం 1, 42, 248 రూపాయలు పొదుపుచేసి పంచాయితీ పరిధిలో ప్రథములైతే, కావలి టౌనులోని మహిళలు 40, 312 రూపాయలు జమ చేసి రెండవ స్థానంలో వున్నట్లు ఎమ్మెల్ డి.వి. రమణయ్య చెప్పారు.

మిషనరీ అమ్మకం

మంచి కండిషన్‌లో వున్న మిషనరీ విక్రయమునకు కలవు

రెండు టన్నుల కెపాసిటీ ఇన్సులేటెడ్ బాయిలర్ స్టా. రియాక్టర్, అసెంబ్లి, హీల్‌మన్ కంప్రెసెర్ మొదలగునవి. కావలసినవారు సంప్రదించండి

M/s. సూర్యప్రకాశం ఇంజనీరింగు కంపెనీ.
వెంకటేశ్వరపురం - నెల్లూరు - 524 005.
Phone : 271 (కొవూరు)

రొయ్యల రైతులకు శుభవార్త

నీటిలో వున్న క్రుళ్ళును, మురుగుదును అరికట్టేందుకు నీటిలో దాగుండే క్రిములను చంపేందుకు, నీటిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు వెంటనే వాడండి

ZEOLITE

కిలో రూ. 8/- లు మాత్రమే

బయోస్పే వారి ఉత్పాదనలన్నీ మాపద్ద లభించును

Ph: 23927, 24197

M/s. నందకిషోర్ ఏజెన్సీస్

6/65, పుట్ట వ్రక్కల, శివాజీ నగర్, బ్రాడ్‌పేట, నెల్లూరు - 2



WANTED

Smart, Good Looking, Energetic, Creative and Dynamic Lady Graduates for the Post of Students Councellor

Contact Personally Bet: 10.00 A.M. to 1.00 P.M.
16 & 17th April '94.

BIIT

Computer Centre •
2nd Floor, Opp: Saibaba Mandir,
NELLORE - 524 001. Phone: 29505



తన సంగీత గేయధారలో ఓలలాడించిన డాక్టర్ సాయికృష్ణ యాచేంద్రాకు మెమెంటో ఇస్తున్న సాహితీ సంస్థ సీతారామ శాస్త్రి. ప్రక్కన విమల్ జంక్షన్ ఉదయ భాస్కర్

మార్కెట్ ఇక్కట్లు

2 పేజీ కొరవ

ట్రాఫిక్ పరిస్థితి అగమ్యగోచరమే. కొంత స్థలం వదలి పెద్ద లారీల పార్కింగ్‌కు సదుపాయం కల్పించి వుంటే బాగుండేది. కొట్ల వరసల మధ్య వదలిన జాగా కూడా కొద్ది. వందలాది మంది రాకపోకలు, కూలీల పరుగులకు అది చాలదు. మళ్లీ పాత ఇరుకు బ్రతుకే- వినియోగదారులకు.

ఈ మార్కెట్‌ను మునిసిపాలిటీకి కాక, మార్కెటింగ్ కమిటీకి అప్పగించి పెద్ద పొరపాటు చేశారు. స్థలం అమ్మకం ద్వారా 60 లక్షలు వచ్చినప్పటికీ, ఏటా మార్కెట్ వేలం ద్వారా రాగల 20 లక్షల ఆదాయం గోవిందే అయింది. కనీసం స్థలం ఖరీదు కూడా ఇప్పటి వరకు జమ కాలేదు మునిసిపల్ ఖజానాకు! ఇప్పుడున్న ఎసి మార్కెట్ పైన ఈ ఏడాది 10 లక్షలా 10వేలు వచ్చింది. పై ఏడాది నుంచి నోట్లో మన్ను.

కొత్త మార్కెట్ వచ్చినా ఎసి మార్కెట్ పూర్తిగా మూసివేయవలసిన అవసరం లేదు. దాన్ని రిటైల్ మార్కెట్‌గా వ్యాపారుల సంఖ్య తగ్గించి కొనసాగించ వచ్చు. అయితే ఈ విషయంలో ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు కమీషనర్ శ్రీ కెవిరెడ్డి.

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ పోతల కృష్ణారెడ్డి మాత్రం ఈ విమర్శలన్నింటినీ తిరస్కరిస్తున్నారు. ఈ మార్కెట్ వ్యాపారుల కోసం కట్టలేదు. రైతుల, వినియోగదారుల సంక్షేమం కోసం కట్టాం. ఇక్కడ తూకాల్లో మోసం వుండదు. బుట్ట త్రాసులు అనుమతించం. కమీషన్ కొట్లు వుండవు. ఎవరి పెత్తందారీ తనమూ చెల్లదు. రైతు ప్లాట్ ఫారం మీద వేలం పెట్టు కుంటారు. అధిక ధర ఎవరిస్తే వారికి అమ్ముతారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు సౌకర్యాలన్నీ ఉచితం. రెస్ట్‌హౌస్ కూడా కడుతున్నాం. ఆడా, మగలకు విడి విడి వసతి వుంటుంది. గడ్డి అన్నారం మార్కెట్ కంటే ఇదే అందంగా వుంది.

వేలం ప్లాట్ ఫారం మీద సరకు నిల్వ వుండదు కాబట్టి, జింకు రేకులషెడ్ అయినా ఎండా, వానల బాధ లేదు. కొట్లు తక్కువ కాబట్టి ఎవరు ఎక్కువ పాడుకుంటే వారికే ఇస్తాం. కలెక్టర్ గారూ దీనికి సరేనన్నారు. కొట్లు చిన్నవనేది వట్టి ఆరోపణ. దేనిలోనైనా 50 బస్తాల సరకు పడుతుంది. దీన్ని మునిసిపల్ మార్కెట్ చేయాలని వ్యాపారులు కుట్రపన్ను తున్నారు. వారి పప్పులు వుడకవు. వారిని ఇప్పటికే ఎన్నోసార్లు చర్చలకు పిల్చాం. వారు రాలేదు. లేబెట్ మార్పులు అధికారులు చేశారు. రైతులు పాత మార్కెట్‌లో పలు రకాలుగా మోసపోతున్నారు. ఆ మోసం ఇంక జరగడానికి లేదు అన్నారు కృష్ణారెడ్డి.

మార్కెట్ ప్రక్కనున్న కోనేరులో క్రింద కోల్డ్ స్టోరేజి, పైన పార్కింగ్ స్థలం. ఆపైన 4 అంతస్తులలో రిక్రియేషన్ క్లబ్, పండ్లు, పూల మార్కెట్‌లు కడతామని చెప్పారు. ఇప్పటి వరకు 94 లక్షలు ఖర్చు పెట్టారట. ఇంకా కోటికి పైన వ్యయం చేయనున్నారు.

నిర్మల వక్కపొడి

నెల్లూరు 524 002.

చేతితో తాకని శుభ్రత - చవులూరించే రుచి, స్వచ్ఛత!

చేతితో తాకకుండా, పూర్తిగా యంత్రాల సహాయంతో అధునాతన తీరులో తయారౌతున్న నిర్మల వక్కపొడి

పదిహేను పైసల పొట్లాలను రుచి చూడండి!

DON'T GIVE HIM A FISH BUT TEACH HIM HOW TO FISH

We have designed an easy Computer Course to suit your Children THE SUMMER VACATION CAN BE SPENT ON LEARNING COMPUTERS WITH

BIIT

DECIDE TODAY

COURSE COMMENCES ON 15th APRIL 1994

BIIT COMPUTER CENTRE

2nd Floor, Opp. Saibaba Mandir, Nellore - 524 001. ☎ : 29505

జిల్లా వార్తలు

5 పేజీ కొరవ

ప్రవేశపెట్టిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ రెవిన్యూ శాఖ పుణ్యమా అని వెంకటగిరి రైతులకు కలలా మిగిలి పోతున్నది. ఉగాది పండుగ సందర్భంగా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామన్న ప్రచారం జరిగింది. రెవిన్యూ ఆఫీసుకు రైతులందరినీ తరలి రమన్నారు. ఘనత వహించిన రెవిన్యూ శాఖ వారు బాలిరెడ్డిపాళెం గ్రామస్తులు 28 మందికి, మడిచేను కండ్రిగ వారికి మరో 12 పుస్తకాలు అందించి చేతులు దులుపుకొన్నారు. వెంకటగిరి మండలంలో 79 గ్రామాలు వున్నాయి. వేలాది మంది రైతులకు పుస్తకాలు అందించాలి. సంవత్సరం మల్లగుల్లాలు పడి 40 మందికి అందించే సరికి రెవిన్యూ వాళ్ల పని అయిపోయింది. ఈ లెక్కన మొత్తం మండలంలోని ప్రజలకు అందించను 2 వేల సంవత్సరాలు దాటిపోతాయేమో!

దామర మడుగు సొసైటీ అధ్యక్షుని మరణం

దామర మడుగు ప్రాథమిక సహకార పరపతి సంఘ అధ్యక్షులు; కోవూరు చక్కెర ఫ్యాక్టరీ కేన్ మేనేజిమెంట్ కమిటీ సభ్యుడు ఎం.వహాబ్ జాన్ 1 తేది మరణించారు. షుగర్ ఫ్యాక్టరీ చెరుకు కోత కూలీలను తెచ్చేందుకు తమిళనాడు వెళ్లి అస్వస్థులయ్యారట. అక్కడ నుండి నెల్లూరుకు తీసుకొచ్చి ఆసుపత్రిలో చేర్చిన నాల్గవ రోజు కన్ను మూశారు. అదే రోజు జరిగిన అంత్యక్రియల్లో షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్ సామంతు సుబ్బారెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు జక్కా వెంకయ్య, బి.పి.భానురాజా తదితరులు పాల్గొన్నారు. 7 తేది షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో జరిగిన సభలో సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ వేమారెడ్డి రామచంద్రారెడ్డి కూడా పాల్గొన్నారు. వక్తలు సామంతు సుబ్బారెడ్డి, జక్కా వెంకయ్య కార్మికుల కోసం వహాబ్‌జాన్ చేసిన సేవలు కొనియాడారు.

వాశిలి కాలనీకి డాక్టర్ రిబ్బన్ కటింగ్

వాశిలి లోని బలహీన వర్గ గృహ సముదాయాన్ని ఆత్మకూరు శాసనసభ్యులు డాక్టర్ సుందర రామిరెడ్డి 5 తేది ప్రారంభించారు. అనంతరం కాలనీకి జగజ్జీవన్‌రామ్ కాలనీగా పేరు పెట్టి సభలో మాట్లాడారు. గ్రామంలో రాజకీయ కక్షలు లేకుండా ఐకమత్యంతో వుండి పనులు చేయించుకొమ్మని సలహా యిచ్చారాయన. పర్యటనలో పాల్గొంటారని ముందుగా ప్రకటించిన మంత్రి సాంబశివరాజు, ఎం.పి. పద్మశ్రీ, కలెక్టర్ కార్యక్రమానికి హాజరు కాలేదు. కాని జాయింట్ కలెక్టర్ సతీషచంద్ర, నెల్లూరు ఆర్డీవో సత్యప్రసాద్ కార్యక్రమానికి వచ్చారు.

నత్తనడకనకు నిలువుటద్దం రాపూరు ఆర్టీసి!

నత్త నడకకు నిలువుటద్దంగా రాపూరు డిపో నుండి నడిచే ఆర్టీసి బస్సులను పేర్కొనవచ్చు. నిదానమే ప్రధానం అంటూ సాగిపోతున్న ఈ బస్సులతో జనం విసిగి వేసారి పోతున్నారు. ఇతర డిపోల నుండి వచ్చే బస్సులు రాపూరు నుండి నెల్లూరు చేరను రెండు గంటలు పడుతుంటే డిపో బస్సులు తాపీగా మూడు గంటలకు గానీ చేరడం లేదు. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే డిపో మేనేజర్‌కు చెప్పుకోమని డ్రైవర్ నిర్లక్ష్యంగా సమాధాన మిస్తాడు. రాపూరు డిపో నుండి వెళ్లే విజయవాడ, తిరుపతి, నెల్లూరు ఫాస్టు సర్వీసులను అర్థాంతరంగా నిలిపి వేశారు. దీనివల్ల వుద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. మామూలు సర్వీసులు వేగంగా 50 కిలోమీటర్ల వరకు అనుమతించినట్లు ఆర్.ఎం. స్థాయి అధికారులు చెబుతున్న డి.ఎం. వాటిని 40 - 30 కిలోమీటర్ల మధ్య కుదించడంతో డీజల్ పొదుపు మంత్రమే కారణమా?

ప్రజాసేవ మా కర్తవ్యం అని బస్సుల పై రాసుకోవడమే కాదు, ప్రజలకు సౌకర్యంగా ఆర్టీసి బస్సులు నడపాలని తలపోస్తే మంచింది.

కొరవ 6 పేజీలో

రాయప్రోలు జయంతి

5 పేజీ కొరవ

జీవించారు. భారత జాతి చరిత్ర, సంస్కృతిలను పునరుద్ధాటించను తన కవిత ప్రతిభను ప్రదర్శించారు. గురజాడ దేశ మంటే మట్టికాదోయ్ అని ప్రబోధిస్తే, రాయప్రోలు దేశమును ప్రేమించమన్నారు. ఆయన భావ కవితా పితామహుడు.

గురజాడ భావకవిత్వంలో ఉదారభావం వుంది; రాయప్రోలు కవిత్వం హృదయ సంబంధమైనది - అన్నారు శ్రీకొత్తపల్లి.

రాయప్రోలు వారి తృణ కంకణం, రూపనవనీతం కావ్యాలలో అమలిన శృంగారం ప్రస్తావించి సోదాహరణగా వివరించారు. ఆయనకి కవిత్వంలో పాండిత్యానికి స్థానం లేదని వాక్రొచ్చారు వీరభద్రరావుగారు.

జమీన్‌రైతు మేనేజర్ శ్రీ తూపిలి వనమాలి వెయ్యిరూపాయల నగదు, నూతన వస్త్ర సత్కారం అందచేశారు. గోపాలరెడ్డిగారు మరొక ఐదు వందల నగదు, శాలువాతో సత్కరించారు. సభకు తొలుత అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, చివర్న బివి నరసింహులు స్వాగత వందనాలు చెప్పారు. శ్రీరామమూర్తిగారి పేరిట, ఈ సభ నిర్వహణకు 'ఏర్పర్చే ట్రస్టుకు ఆయన మిత్రులు శ్రీ పివి రమణారెడ్డి అధ్యక్షులుగా వుండాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఒంగోలు కోడె అమ్మబడును

ఒంగోలు మేలుజాతి కోడె 3 మూరలు ఎత్తుది అమ్మబడును. వివరాలకు

కలికి సుబ్బరామరెడ్డి

నార్త్‌మోపూరు - నెల్లూరు జిల్లా

బుచ్చిరెడ్డిపాళెంలో ఇల్లు అమ్మబడును

కోనేటి పడమట వీధిలో గల మిద్దె ఇల్లు దాని ప్రక్కన రేకులు వేసి ఉన్న ఇల్లు, ఒరల బావి, బావి దగ్గర సమీపంకు వేసి వున్న ఇల్లు కట్టుబడి, ఖాళీ స్థలం అంతా 72 అంకణములు గల ఇల్లు అమ్మబడును.

వివరములకు

కె. పద్మనాభన్

A4, ఆనంద్ అపార్టుమెంటు, 108-109, రంగారోడ్డు మైలాపూరు, మద్రాసు - 600004

హెచ్చరిక

నెల్లూరు చిన్నబజారు కలస్‌మహల్‌లోని (సంతపేట) సుమారు 160 అంకణములు నా తల్లి గారైన షేక్ మియాజాన్ సాహెబ్ గారి భార్య హాజీ అబీమున్నీసా బేగం గారి స్వంత ఆస్తి, నా తల్లి మరణానంతరము ఆ ఆస్తికి నేను ఏకైక వారసుడను

ఇతరులెవ్వరికి పై ఆస్తిలో అనగా 160 అంలలో, ఎలాంటి హక్కు కాని భాగం కాని లేదు. పై విషయంలో ఇతరు లెవరైనా ఆక్షేపించిన ఎడల నా హక్కును ప్రశ్నించిన గాని నేను తీసుకో బోయే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

పై ఆస్తికి అప్పులు గాని అడుమానములు గాని లేవు.

MD. గయాసుద్దీన్

2/9/16, మాదరి వీధి, కావలి

బలాది లేహ్యం

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు, మొదలగు వ్యాధులపై పనిచేయును. తీర్ఘశక్తి, రక్తవృద్ధి బలము ఉత్సాహమును కలిగించును.

200 గ్రాముల సీసా రూ.40/- ఇతర ప్రసిద్ధ ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్ధన ఆయుర్వేద ఫార్మశీ

4/607, ఉస్మాన్‌సాహెబ్ పేట నెల్లూరు - 524 002.

జెండావీధి హత్య

మొదటి పేజీ కొరవ

వుంటేది స్టైప్ లోపలు: కాళం పోలీసుల చేతిలో వుంటుంది. దానిలోపలుంచే ముద్దాయి పై బయట నుంచి ఒక సాధారణ వ్యక్తి వచ్చి దౌర్జన్యం చేయడమనే పెపమంటేనే పోలీసు లింత తెలివి తక్కువగా తమలో పాయిజారితనాన్ని బయట పెట్టుకున్నది అర్థమై పోతుంది. 9 తేది ఉదయం షమ్మీ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి మాగుంట యువసేన సభ్యుల పలుకుబడి వల్లే తననిట్లా హింసించి, అవమానించారని ఆరోపించారు. ఆ వార్త పత్రికల్లో వచ్చిన రాత్రే ఈ హత్య జరిగింది.

షమ్మీ, మరి నలుగురు స్నేహితులతో కలసి జెండావీధిలోని కూల్‌డ్రింక్ షాప్ దగ్గర నిలబడి వున్నప్పుడు జమీర్ బృందం వచ్చి దాడిచేసి, గొడ్డళ్లతో నరికారని, అయితే షమ్మీ తప్పించుకోగా, మజీద్ చనిపోయాడని కేసు. దాడి తర్వాత షమ్మీ అనుచరులకు చెందిన ఒక టీవి షాపును, మరొక అంగడిని జమీర్ బృందం ధ్వంసం చేసిందంట. ఆ ఘటనలో మరిద్దరు గాయపడ్డారు. తమపై దాడిచేసిన వారికి మాజీ కౌన్సిలర్లు సందాని భాషా, షఫీ, ఇబ్రహీం, బస్ ఓనరు చాంద్‌బాషా సహకరించారని, ఆయుధాలు అందించారని వారు ఫిర్యాదు చేశారు.

అదేమి దురదృష్టమో, ఈ హత్యానేరంలో అనవసరంగా మాగుంట కుటుంబీకులకు రక్తపు మరకలు అంటాయి. హత్యచేసిన జమీర్ మాగుంట వారికి ముఖ్యుడు కావడంతో, వారిపై దుష్ప్రచారం జరుగుతున్నది. హత్య చేయగానే, ఆ హంతకులందరూ నేరుగా వారి ఆశ్రయానికి వెళ్లారని దురభిప్రాయపడి, చనిపోయిన మజీద్ అంత్యక్రియల సమయంలో మాగుంట వారిని నిందిస్తూ నినాదాలు చేశారు. హంతకులకు ఆశ్రయం కల్పిస్తున్నారని ఆరోపణలు చేశారు. 12తేది ఉదయం నిందితుడైన జమీర్‌ను, అతడి అనుచరులు ఏడుగుర్ని పోలీసులు అరెస్ట్ చేసి, వెనువెంటనే కోర్టుకు హాజరు పరచి రిమాండుకు పంపారు. వారే పోలీసుకు లొంగిపోయారన్న ఆరోపణా వుంది.

ఈ కేసులో సందాని భాషాకు ప్రమేయం లేదని, తెలుగు దేశం నాయకులు పాత కోపంతో అతడి పేరు ఇరికించారని ఒక వర్గం కథనం.

ఇటు కాంగ్రెస్, అటు తెలుగు దేశం వారులిద్దరూ ఈ హత్యకు అసెంబ్లీ రాజకీయాలతో ముడి పెడుతున్నారు. ఎన్నికలు దగ్గర్లో వుండడంతో అత్యధిక జన సాంద్రత కలిగిన జెండా వీధిలో స్థానం కోసం తెలుగు దేశం వారులు షమ్మీని, కాంగ్రెసీయులు జమీర్‌ను విపరీతంగా రెచ్చ గొట్టడం వల్లనే అక్కడ రౌడీ రాజకీయాలు మితిమీరి పోయాయన్నది వాస్తవం. హత్య తర్వాత, మాజీ ఎమ్మెల్యే శ్రీ కెవి సుబ్బారెడ్డి జమీర్ అనుచరులకు ధైర్యం చెప్పడం కోసం అక్కడికి వెళ్లి, మాగుంట యువసేన కార్యాలయం తెరిపించి, భయపడ వద్దని చెప్పి వచ్చారట; తెలుగు దేశం నాయకుడు శ్రీ తేగానారసింహారెడ్డి ఈరోజు ఉదయం షమ్మీ ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చి వచ్చారట.

పోలీసు దర్యాప్తులో కూడా లోపాలున్నాయి. నిందితులు రెండు రోజులపాటు నిర్భయంగా అక్కడే తిరిగినా పట్టుకోలేదనే ఫిర్యాదు వుంది. పై పెచ్చు, కేసులో పేర్లనమోదు గురించి పై వారితో "సంప్రదింపులు" జరపకుండా స్వతంత్రంగా వ్యవహరించాడన్న కోపంతో వన్‌టౌన్ సబిన్స్‌పెక్టర్ శ్రీ దేవకుమార్‌ను క్షణాల మీద బదలీ చేశారని మరొక ఆరోపణ. అక్కడికి పోస్టింగ్ చేసిన రజనీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్‌లో జనార్ధనరెడ్డి వర్గానికి వ్యతిరేకుడుగా ముద్రపడినవాడు. అయితే ఈ బదలీలలో రాజకీయ ప్రమేయం వుందనడాన్ని ఒక ఉన్నత పోలీసు అధికారి ఖండించారు. కేవలం పరిపాలనావసరంతోనే మార్పులు జరిగాయన్నది ఆ అధికారి వివరణ. ఎటొచ్చీ పోలీసుపై అనుమానాలు బయల్దేరాయి. వాటిని పోగొట్టుకోవడానికైనా, తమ నిజాయితీ నిరూపణకు ఈ కేసులో వారు ఖచ్చితంగా వ్యవహరించడం అవసరం. ఇద్దరు వీధిరౌడీల మధ్య జరిగిన ఘర్షణ మాగుంట కుటుంబీకులపై నిందకు కారణం కావడం దురదృష్టకరం. ఇటువంటి అసాంఘిక శక్తులతో సంపర్కం, వారికి ఆశ్రయం, పలుకుబడి ప్రయోగం ఎప్పుడూ ప్రమాదకరమే!

కాన్షీరాం

మొదటి పేజీ కొరవ

ప్రభావం గణనీయంగా వుంటుంది. పార్టీల జాతకాలు తారుమారు చేయగల సామర్థ్యం వుంది. ఓటర్లలో దాదాపు 18 శాతం వరకు వున్న హరిజనాది బలహీన వర్గాలకు కాపులు, యాదవులు, మైనారిటీలు తోడైతే ఆంధ్రప్రదేశ్‌లో అధికారం తమదేనని కాన్షీరాం అంచనా.

ఈ నేపథ్యంలో కాపు నాయకుడు శ్రీ ముద్రగడ పద్మనాభం అనిర్ణయ వైఖరి బిఎస్‌పి నేతలకు ఆశ కల్గిస్తున్నది. పద్మనాభాన్ని తమ వైపుకు త్రిప్పుకుంటే కాపుల్లో ఆలోచనలు రెట్టింపు వచ్చున్నది భావన. తమ ప్రతిపాదనకు సమ్మతిస్తే బిఎస్‌పి రాష్ట్ర నాయకత్వం చేతిలో పెడతామని పద్మనాభంకు కాన్షీరాం ప్రతినిధులు బాస చేశారట. విడిగా స్వంత పార్టీపెట్టి, తమతో పొత్తు కుదుర్చుకున్నా సమ్మతమేనని కూడా చెప్పినట్లున్నారు. ఈ రెండింటిలో దేనికి సై అన్నా, పద్మనాభం కాంగ్రెస్‌ను చిక్కుల్లో ఇరికించిన వాడౌతాడు. ఆయనంతటి తీవ్ర నిర్ణయం తీసుకుంటాడా? ఆయన నిర్ణయం తీసుకున్నా బిఎస్‌పిని వరించడానికి కాపులు సిద్ధపడతారా? ఏమో, చెప్పలేం!

ఉగాది పచ్చడి జాడి

-జయంపు కృష్ణ

బెల్లం కల్తాంలోనే మాయ మయింది
వేప చేదు విరిగి ఇగిరి పోయింది
మామిడి పిందె వగరు ఎగిరి పోయింది
చింతపండు పులుపు ఆలుపు కొచ్చింది
నవరసాల మిశ్రిత ఉగాది పచ్చడి
నవ్వరసాలూరుతోంది నాలుకపై పడి-
'గాట్' గాటిలోపల పడిందటూరా?
డంకెల్ డంకెలు వినపడ్డాయా?
బ్రెస్లీ సవరణల వివరణలు కావాలా?
జి-15-, జి17, జి-7 ఫార్ములాలు
కలిపితే
ఐ.ఎమ్.ఎఫ్.ను, శేషన్‌తో గుణిస్తే
రాఫెల్‌ను, లంగర్‌హౌస్‌ను వడపోస్తే
సామాన్యుడి నోటిలో ఉగాది పచ్చడి
త్యాగయ్య ముందు మైకెల్ జాక్సన్
కచేరి-
సారాయి దురాయితో నీరుగారిపోయింది
చీప్ లిక్కర్ నిక్కి తెరచాప ఎత్తింది
కొత్తలేబిల్‌తో ఉగాది పచ్చడిజాడి
యాడ్స్‌లో వెరైత్రించే పూజాబేడి
అయితే వుత్సవంగా పూరూరా ఉగాది
నోరూరా సాగిపోతోంది ప్రతి ఏడాది-
చిర్నవ్వు, కన్నీళ్లా కలిసి జీవితం
హొయ్యారం, వోల్టేజి కలిసి కవిత్వం
అందుకే ఉగాది తెలుగు వారికి
దర్పణం
హృద్యవయ్యాలలూగించు రసరమ్య
గీతం-

ఉత్తరక్రియలు



జననం: 15.7.1930
మరణం:6.4.1994

మా తండ్రి

భట్టారం వెంకట శేషయ్య గారు

6.4.94 తేది స్వర్గస్థులైనారు. వారి దశాహం 15.4.94 తేది శుక్రవారం బాలాజీ నగర్ పాలబూత్ సెంటరు 30/346, నంబరు గల స్వగృహమునందు జరుగును.

భట్టారం నాగేంద్రం, భట్టారం రామమోహన్

జనవాణి

3 పేజీ కొరవ

రొయ్యల కంపెనీ నిర్వాకం

నెల్లూరు రూరల్ మండలంలోని రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ వారు తెచ్చి పడవేస్తున్న ఆవశేషాల దుర్గంధాన్ని ప్రజలు భరించలేక పోతున్నారు. విదేశాలకు రొయ్యలను ఎగుమతి చేస్తున్న ప్రముఖ కంపెనీ రొయ్యల తల, తోకలను రాత్రి సమయాల్లో పొట్టేపాళెం గ్రామానికి వెళ్లే కంబాల తూము వద్ద ట్రాక్టర్‌లో తెచ్చి వేసి వెళుతున్నారు. ఆదుర్గంధాన్ని ఆ వైపుగా పొట్టేపాళెం, నర్సింహకొండ, జొన్నవాడ, ములుమూడి, తోటపల్లి, గొల్లకందుకూరు గ్రామాల ప్రజలు భరించలేక పోతున్నారు. నెలల తరబడి ఈ పని గుట్టు చప్పుడు కాకుండా చేపడుతున్నా అడిగే అధికారి లేకపోవడం వల్ల వారు సజావుగా తమ పనిని చేసుకొని పోతున్నారు.

పొట్టేపాళెం -పి. సుబ్బరామయ్య

ముందు పోలీస్ గూండాల పని పట్టండి

టౌన్‌లో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ, ప్రజల మాన ప్రాణాలతో చెలగాటమాడుతున్న గూండాలను చంపి వేయండంటూ ఒక పత్రికలో డియస్‌పి చేసిన ప్రకటన చూశాక ఇది వ్రాయాలనిపించింది. టౌన్‌లోని రౌడీ వర్గాలవారు ఒకరి నొకరు చంపుకొని భవిష్యత్తులో రౌడీ మూకల వేర్లు లేకుండా చేసుకొంటున్నారు. ఈ విధానాన్ని పెంచి పోషించింది పోలీసులేనని డి.యస్.పి.గారు మరచి పోయినట్లుంది. వ్యభిచారుల వద్ద కూడా మామూళ్లు తీసుకొనే అధికారులు ఎంతమంది వున్నారో డియస్‌పికి తెలియదా చెప్పండి? వీధి తగాదాలు, దొంగతనాలు మొదలు రేప్‌లు చేసే స్థాయి వరకు కానిస్టేబుళ్లు ఎదిగిపోయి వున్నారు. లంచాలమయమై పోయిన పోలీస్ వ్యవస్థను సరిదిద్దేవారే లేరు. రాజకీయ నాయకులకు గులాములు కాని పోలీసులు ఈ కాలంలో అసలెవరైనా వున్నారా? అందువల్ల డియస్‌పి గారూ, ముందు పోలీస్ గూండాల పనిపట్టి, తరువాత వీధి గూండాలపైకి రమ్మని మనవి.

నెల్లూరు -వి.వి.శరత్‌కుమార్.

ఎసి నగర్ కొళాయిల్లో నీరు రావడం లేదు

ఎసి నగర్ పంపింగ్ స్టేషన్‌లో తరచూ ఏర్పడుతున్న విఘాతాల వల్ల బాలాజి నగర్, ఎసి నగర్ ప్రాంత వాసులు కొళాయిల్లో వారానికి రెండు రోజులు కూడా నీళ్లు రాక పడరాని పాట్లు పడుతున్నారు. మామూలుగానే ఇక్కడి కొళాయిల్లో సన్నటి నీటిధార వస్తుంది. టౌన్‌లోని ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే నీరు వచ్చే సమయం కూడా తక్కువే. నీటిని పంపింగ్ చేయను నాలుగు మోటార్లు వున్నా అవి ఏనాడు సక్రమంగా పనిచేయవు. చిన్న చిన్న రిపేర్ల సమయంలోనూ నీళ్లు రావు. కరెంట్ కోతంటూ ఇటీవల అదనపు నీటి కొరత ఏర్పడుతుంది. 40 వేల మంది ప్రజలను రెండురోజుల కొకసారి చిన్నపాటి మరమ్మత్తులకు గూడ మునిసిపాలిటి బాధ పెట్టడం సమంజసం కాదు. పాతబడి పోయిన మోటార్ల స్థానే కొత్త వాటిని పెట్టించాలి. యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేస్తుండాలి.

నెల్లూరు -పున్నం బసవయ్య

కరెంట్ కోతతో విద్యార్థుల పాట్లు!

విద్యుత్ కోత వల్ల విద్యార్థులు పడుతున్న పాట్లు చెప్పనలవికావు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎప్పుడు కరెంట్ పోతుందో, ఎప్పుడు వుంటుందో తెలియని పరిస్థితి ప్రస్తుతం వుంది. రాత్రి 8 గంటల నుండి 12 వరకు ఏ సమయంలో కరెంట్ పోతుందో ఎవరూ చెప్పలేరు. విద్యార్థులు చదువుకొనే సమయం ఇదే అయినా విద్యుత్ శాఖాధికారులు కనికరించరు. వేసవి తాపమున ప్రశాంత వాతావరణంలో చదువుదామన్నా అప్పుడూ విద్యుత్ కోతే. ఇక ఎప్పుడు చదివి పరీక్షలు రాయాలో అర్థమై చావడం లేదు. విద్యార్థుల పాలిట విలన్లుగా తయారయ్యారు విద్యుత్ శాఖాధికారులు.

లేబూరు -ఎం. సిద్దార్థకుమార్

వివాదాస్పదమైన నంది అవార్డులు

ఈసారి రాష్ట ప్రభుత్వం సినీ పరిశ్రమకు సంబంధించి ప్రకటించిన నంది అవార్డులు వివాదాస్పదమయ్యాయి. అవార్డులను వెల్లడి చేస్తూ న్యాయమూర్తి పరమ చెత్తగా చిత్రాలున్నాయని వ్యాఖ్యానించారు; మంచిదే. తెలుగు చిత్రాలు ఈ మధ్య ఆ విధంగానే వున్నాయనుకోండి. ఆ విధంగా విమర్శించే ముందు న్యాయమూర్తి అధ్యక్షతన ఉత్తమ చిత్రాలంటూ ఎంపిక చేసిన వాటిని గూర్చి కూడా మరోసారి ఆలోచించి వుంటే బాగుండేది. కమిటీ ముందుకు సామాజిక స్పృహతో తీసిన దండోరా, మానవత్వాన్ని పరిమళింప జేసే మాతృదేవోభవ వంటి చిత్రాలు వచ్చినా ఎందువల్లో వారికి నచ్చలేదు. డబ్బు సంపాదించేందుకు కిడ్నాపులు చేయండంటూ ప్రబోధించిన మనీ వంటి చిత్రాన్ని అవార్డుకు ఎంపిక చేశారు. గాయం వంటి హింసాత్మక ధోరణిని ప్రబోధించే చిత్రానికి దండిగా అవార్డులిచ్చారు. ఉత్తమ నటుడిని ఎంపిక చేసిన చిత్రంలో ప్రధాన ఇతివృత్తం భర్త వుంపుడుగత్తెను పెట్టుకొన్నా భార్య ప్రశ్నించకూడదు. మరో విడ్డూరం ఏమిటంటే ఉత్తమ నటీ, నటులిద్దరివీ అరువు గొంతులే! గారడీ విద్యలను ప్రదర్శించే మాయలోడు ఉత్తమ కుటుంబ కథాచిత్రం. మాతృదేవోభవ చిత్రంలో మాధవి నటన; మిస్టర్ పెళ్లాంలో ఆమని నటన అదేవిధంగా దండోరాలో నారాయణమూర్తి; బావ-బావమరిదిలో సుమన్ నటన సామాన్య ప్రేక్షకులకు చూపించినా ఎవరు చక్కని నటన ప్రదర్శించారో చెప్పేస్తారు. తొలిసారిగా ప్రవేశ పెట్టిన ఉత్తమ ఫిలిమ్ క్రిటిక్ అవార్డు ప్రకటనలోనే ఎన్నో కిటుకులు వుండినాయి. ఎవరికోసం, ఎందుకోసం, ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారన్నది కనీసం కమిటీలోని వారైనా ఆత్మ విమర్శ చేసుకోవాలి.

నెల్లూరు -ఎమ్.యుగంధర్

పంచాంగం

ఏప్రెల్ తిథులు

చైత్రశుద్ధ

తె 16ఆది షష్టిప.గ. 1.38 వ
తె 17ఆది షష్టిప.గ. 2.22 వ
తె 18సోమ సప్తమిప.గ. 2.37 వ
తె 19మంగళ అష్టమిప.గ. 2.20 వ
తె 20బుధ నవమిప.గ. 1.33 వ
తె 21గురు దశమిప.గ. 12.22 వ
తె 22శుక్ర ఏకాదశిప.గ. 10.45 వ

స్వయంపాకుల శ్రీనివాసులు యం.ఏ.

కొత్త సినిమాలు లేవని బాధ పడేవారెవరూ లేరు!

మార్చి మొదటివారం దాటిన తర్వాత మూడు వారాలపాటు ఏ తెలుగు చిత్రమూ విడుదలవలేదు. ఒక్క కొత్త చిత్రమైనా రాలేదే అని ప్రేక్షకులు కూడా ఎక్కడా బాధ పడుతున్నట్లు దాఖలాలు లేవు. దీన్ని బట్టి ఊహించని ఎడారు దెబ్బలతో తెలుగు సినిమా రంగం ఎంతటి కుంది నడక నడుస్తుందో విశదమవుతోంది. చాలామంది బయ్యర్లు దెబ్బతినడంతో చాలా చిత్రాల షూటింగ్‌లు

మద్రాసు సినిమా వార్తలు

మందకొడిగా సాగుతున్నాయి. ప్రైవేటైయర్స్ పెట్టుబడి పెట్టడానికి సాహసించడం లేదు. స్టార్ ఇమేజ్‌తో తీసే చిత్రాల పట్ల కూడా ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ఏప్రిల్‌లో విడుదలవుతున్న భారీ చిత్రం "భైరవ ద్వీపం", "యమలీల, పుట్టినా మగాడిగా పుట్టకూడదు" వగైరా చిత్రాలను కూడా ఈ నెలలోనే విడుదల చెయ్యాలని తొందర పడుతున్నారు!

జమున దర్శకత్వంలో "డాక్టర్ అరుణ"

జమున దాదాపు 15 ఏళ్ల క్రితం "డాక్టర్ అరుణ" స్క్రిప్టును సిద్ధం చేసింది. హీరోయిన్‌గా నటిస్తూ, తానే దర్శకత్వం చేయాలనుకుంది. ఇంతలోనే రాజకీయ రంగంలో ప్రవేశించడంతో ఆ ప్రయత్నాన్ని విరమించింది. ఇటీవల అదే సబ్జెక్టును తెర కెక్కించాలనే ఉద్దేశ్యంతో మద్రాసు వచ్చిందామె. కొందరు తారలను కలిసింది. ఇప్పుడామె హీరోయిన్‌గా నటించదు గాని, దర్శకత్వం మాత్రం చేస్తుంది. నాయిక పాత్రను ఎవరు ధరిస్తారో త్వరలో తెలుస్తుంది.

"గ్యాంగ్ మాస్టర్" పతాక సన్నివేశం

"ఏప్రిల్ 10 నుంచి నాలుగు రోజుల పాటు క్లయిమాక్స్ చిత్రీకరణతో షూటింగ్ పూర్తయినట్లే" అన్నారు 'కళాబంధు' టిక్కవరపు సుబ్బరామిరెడ్డి. తయన నిర్మిస్తున్న మహేశ్వరి పరమేశ్వరి ఫిలిమ్స్ "గ్యాంగ్ మాస్టర్" చిత్రంలో కృష్ణంరాజు, రాజశేఖర్, చంద్రశేఖర్, మురళీమోహన్, చరణ్‌రాజ్, తనికెళ్ల భరణి, బ్రహ్మానందం, బాబూమోహన్, రాజా, నగ్మా, వాణీవిశ్వనాథ్, కవిత, ఐటిత, తనూజ, శుభశ్రీ, దేవదాస్ కనకాల ప్రభృత తారాగణం. రచన : పరుచూరి సోదరులు, గీతాలు: వేటూరి, సంగీతం : ఎ.ఆర్.రెహమాన్, ఛాయ : వి.ఎస్.ఆర్. స్వామి.

కొరవ 11 పేజీలో



భగవాన్ శ్రీ శ్రీ శ్రీ వెంకయ్యస్వామి వీరియో ఫిలింలో ఒక దృశ్యం

రజనీకాంత్ నిర్ణయం మన హీరోలు విన్నారా!

"పరుగెత్తి పాలు తాగడం కన్నా నిలుచొని నీరు తాగడం మేలు కదా! ఈ పరుగుల పందెంలో నేనెందుకు పాల్గొనాలి. ఆస్తిపాస్తులు, పేరు ప్రఖ్యాతులు సంపాదించాను. ఇంకా సంపాదించవలసిన అగత్యం ఏముంది ? అయితే ఈ సినిమా రంగం మీద ఆధారపడి ఎందరో కార్మికులు బ్రతుకుతున్నారు. వాళ్ల కోసమే నేను నటించవలసి వస్తోంది. వాళ్ల కోసమే ఏటా ఒక చిత్రం చేయడానికి నిశ్చయించాను. వాలుగైదు చిత్రాలలో నటించడానికి నేను ఒప్పుకున్నా ననుగోంది. వేడవిడిగా ఏవో కథలను సృష్టిస్తారు. ఆదరా బాదరాగా షూటింగ్‌లు కొనసాగిస్తారు. హీరోను బట్టి చిత్రాలు ఆడే రోజులు పోయాయి. ప్రేక్షకుల అభిరుచిలో ఎంతో మార్పు వస్తోంది. ఒకే మూసలో పోసి తయారు చేసినట్లున్న చిత్రాలను వాళ్లు ఆదరించడం లేదు. పాత ఫార్ములాలకు దర్శక నిర్మాతలు తిలోదకాలివ్వాలి. నేను కూడా వైవిధ్య పాత్రలలో కనిపించకపోతే వాళ్లకు బోర్ కొట్టేస్తుంది. అందుకే చక్కని విశిష్టమైన కథ దొరికితే ఇకపై ఏటా ఒకే ఒక చిత్రంలో నటిస్తాను." అని రజనీకాంత్ ప్రకటించారు. ఈ విషయాన్ని మన హీరోలు గుర్తిస్తారా?

ఛైర్మన్‌గా తిక్కవరపు సుబ్బరామిరెడ్డి

కేంద్ర ప్రభుత్వ సినిమా అవార్డుల కమిటీ జ్యూరీ ఛైర్మన్‌గా శ్రీ తిక్కవరపుసుబ్బరామిరెడ్డి నియమితులైనారు. "ఎల్.వి. ప్రసాద్ గారి తర్వాత చాలా కాలానికి ఈ పదవి మళ్లీ తెలుగు వాడిని వరిస్తోంది. ఈ మారు అవార్డుల ఎంపిక చాలా జాగ్రత్తగా జరుగుతుందని మా నమ్మిక." అన్నారు మల్లెమాల సుందర రామిరెడ్డి.

ఆడవాళ్లకు అదనపు ఆకర్షణ అయినా అందరూ కలసి చూడదగిన కాలక్షేపం

తోడికోడళ్లు

పురాణాల్లోకి వెళ్లి చూసినా, చరిత్ర పుటల్లోకి తొంగిచూసినా, నిత్య జీవితాలను తిరగవేసినా దాయాదుల తగాదాలు కళ్లకు కడ్తుంటాయి. సురేష్ ప్రొడక్షన్స్ వారి "తోడికోడళ్లు" చిత్రం చూసినా దాయాదుల పోరు కనిపిస్తుంది. దాయాదులకు జరిగిన భారత యుద్ధంలాంటి యుద్ధం దర్శనమిస్తుంది.

పెద వెంకట్రాయుడు, చిన వెంకట్రాయుడు అన్నదమ్ములు. అన్యోన్యంగా వుండే ఈ ఇద్దరి కాపురాలు ఒకే ప్రాంగణంలో వుంటాయి. ఇద్దరికీ ముద్దులొలికే కుమారులు, అన్నదమ్ములు. వారి కుమారులు భారతంలోని ముఖ్య పాత్రలను గుర్తు చేస్తారు. అన్నదమ్ముల కుమారుల వయసుతోటి, వారిలో ఈర్ష్య, అసూయలు, స్పర్ధలు కూడా పెరుగుతాయి. పెద వెంకట్రాయుడు పెద్ద కుమారుడు బలరామయ్య (మురళీమోహన్) చిన వెంకట్రాయుడి కుమారుడు భూపతిని (గోకిన రామారావు) ఎలక్షన్లులో ఓడించి మండలాధ్యక్షుడు కావటంతో

చిత్రసమీక్ష
గ్రిద్దలూరు గోపాలరావు

ఆ రెండు కుటుంబాల మధ్య కక్షలు పెరిగిపోతాయి. కొట్లాటలు జరుగుతుంటాయి.

ఈ రగడ మధ్యలో ఒక ముక్కోణపు ప్రేమ చోటు చేసుకుంటుంది. పెద వెంకట్రాయుడు మూడో కుమారుడైన శ్రీహరిని (సురేష్) పెద వెంకట్రాయుడి తోడి కోడళ్ల (జయసుధ, లక్ష్మి) చెల్లెళ్లు (వాణీ విశ్వనాథ్, మాలశ్రీ) పెళ్లి చేసుకునేందుకు అతని వెంటబడతారు. అతడ్ని ఏడిపించుక తింటారు. శ్రీహరి మాత్రం వైజయంతిని (వాణీ విశ్వనాథ్) పెళ్లి చేసుకోవాలని కుంటారు. పరిస్థితుల ప్రభావంతో జ్యోతిని (మాలశ్రీ) పెళ్లాడుతాడు. ఒకానొక సన్నివేశంలో శ్రీహరి తనను అయిష్టంతో పెళ్లాడినాడని తెలిసి జ్యోతి, అరవుల్లో వక్కలైటుగా దాగివున్న తన తండ్రి దగ్గరకు పారిపోతుంది. శ్రీహరి ఆయన అన్వేషణ జ్యోతికోసం అరవులకు పోతారు. భూపతి తన పథంలో వారిని వెంటారుతారు. ఇరువర్గాల మధ్య యుద్ధం జరుగుతుంది. అందులో జ్యోతి కనిపోతుంది. చనిపోయే ముందు తన తాళి తీసి శ్రీహరి వద్ద ఇచ్చి వైజయంతి మెడలో కట్టమంటుంది. శ్రీహరి కట్టారు. అది చూసి జ్యోతి ఆనందంగా కన్ను మూస్తుంది. ఇది పరుచూరి బ్రదర్సు వ్రాసిన కథ.

ఈ కథను డి.రామానాయుడు

కొరవ 11 పేజీలో

MODERN HOUSE FOR RENT

Independent House two bed room bath attached spacious hall and sitting room. Car porch with all modern amenties for rent at Balaji Nagar, Nellore.

LEASE ACCEPTED

CONTACT
✆ : 31033 . Balaji Nagar, Nellore.

ఫోన్: 28528, 26582

శ్రీ బి. స్వామిదాస్ కోచింగ్ సెంటర్

APRJC & పాలిటెక్నిక్ కోచింగ్

- 1994 మే 31 వ తేది జరుగు A.P.R.J.C., జూన్ 19 వ జరుగు పాలిటెక్నిక్ పరీక్షలకు తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో బాలబాలికలకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడును.
- 24 సం.లుగా S.S.C. పరీక్షలలో రికార్డులు సాధించిన ఉత్తమ సంస్థ ద్వారా తక్కువ ఖర్చుతో శిక్షణ.
- ప్రతిభావంతులైన విద్యార్థులకు కన్సెషన్
- అప్లికేషన్ ఫారమునకు రూ. 25/-, హాస్టలు సీటుకు రు. 100/- రి.డి. కట్టి పేరు రిజిష్టరు చేసుకొనవలెను. వివరములకు వెంటనే ఆఫీసు నందు సంప్రదించండి.

అడ్మిషన్లు జరుగుచున్నవి.

క్లాసులు ఏప్రిల్ 21 తేది నుండి ప్రారంభం

శ్రీ బి. స్వామిదాస్ బాలికల జూనియర్ కళాశాల
(ప్రభుత్వంచే గుర్తించబడిన సంస్థ)

M.P.C., Bi.P.C., C.E.C., H.E.C., M.E.C.
తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలు కలవు.
ఇతర కాలేజి విద్యార్థులకు సీనియర్ ఇంటర్ నందు అడ్మిషన్లు ఇవ్వబడును. హాస్టలు వసతి కలదు.

శ్రీ బి. స్వామిదాస్ ఇంగ్లీషు మీడియం హై స్కూల్

- ఈ సం. నుండి 10 వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు రెసిడెన్షియల్ కోచింగ్ వసతి కల్పించబడినది.

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

రూపురేఖలు మారుస్తాం

రూపురేఖలు మారుస్తాం

రూపురేఖలు మారుస్తాం



కామాక్షి స్టీల్స్ యాజమాన్య భాగస్వామి కె. రామకృష్ణయ్య కుమార్తె అరుణ; ఏఆర్ కాలేజి సర్వం సహాధికారి రామసుబ్రహ్మణ్యం కుమారుడు కిశోర్ వీరి వివాహం ఇటీవల నెల్లూరులో జరిగింది.

మునిసిపాలిటి

4 పేజి కొరవ

ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. పాట్లర్లు, కోళ్లు ఇతర జంతువులను వధించడానికి ఆధునిక యంత్రాలతో కూడిన భవనం, దానిలో పరిశుభ్రతను కాపాడడానికి స్పెషల్ ఏర్పాట్లు, రక్తం తడితరాలను అప్పటికప్పుడు శుభ్రపరిచే యంత్రాలు, వ్యర్థ పదార్థాలను ఆవిరితో ఉడకబెట్టి, పశువుల మేతగా మార్చే ఫ్యాక్టరీ వంటివన్నీ దీని క్రింద ఏర్పరుస్తారు. మొత్తం రెండు కోట్ల ఖర్చు. ఫిల్లీలో వేరే పనిపై తిరుగుతూ, కాకతీయంగా ఈ పథకం ప్రతిపాదన చెవిన పడడంతో అక్కడి అధికారులను వప్పించి దాన్ని దేశం మొత్తం మీద ఈ ఏడాది మూడంటే మూడు పట్టణాలకు కేంద్రం ఈ పథకం మంజూరు చేస్తే అందులో నెల్లూరు ఒకటి కావడం, జెకె కృషికి గుర్తు. నెల్లూరుకు తెచ్చారు ఎమ్మెల్యే జెకె. తొలి విడతగా కేంద్రం 65 లక్షలు విడుదల చేసింది. దానిలోకి, ఈ ఏడాదికి 29 లక్షల ఖర్చుతో మార్కెట్ పునర్నిర్మాణం ప్రథమ దశ చేపడుతున్నారు.

ఆత్మకూరు బస్టాండు, సౌత్‌స్టేషన్ అండర్ బ్రిడ్జిల క్రింద ఫ్లాట్ ఫారాలను 10 లక్షల ఖర్చుతో ఎత్తు చేస్తున్నారు. దీనివల్ల వానకు బ్రిడ్జి క్రింద నీళ్లు నిలబడినా నడిచే వారికి ఇబ్బంది వుండదు. ఆత్మకూరు బస్టాండు బ్రిడ్జి క్రింద నిల్చి వాన నీళ్లను సత్వరం తొలగించడానికి ఒక అడనపు పైపు అమరుస్తారు. రివర్స్ స్లూపల్ వరదనీటి ప్రవాహానికి మార్గం ఏర్పరుస్తారు. సౌత్ స్టేషన్ బ్రిడ్జి క్రింద స్లర్ పంపులో కొత్త పంపింగ్ స్టేషన్ నెలకొల్పుతారు. ఈ పంపులు డైనేజిలో వచ్చి బురద, చెత్త చెదారాలను కూడా ఎప్పటి కప్పుడు పైకితోడేస్తాయి. ఇదివరకు వలె ఆ కంపు కోవెటలో మునిగి పైపులు క్లీన్ చేయవలసిన అవసరం లేదు.

విజయమహల్ రైల్వే బాక్స్ పైప్ బ్రిడ్జికి అటు ఇటు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి 31 లక్షలు కేటాయించారు. నీటి సరఫరా, డ్రైనేజిల పనులకు 40లక్షలు చూసించారు. రోడ్లు, లైట్లను మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేశారు ఈ బడ్జెట్ లో. దానికి 11,దినికి నాలుగున్నర లక్షలు మాత్రం కేటాయించారు. 11 లక్షలు ఒక్క రోడ్డు పూర్తిగా మరమ్మత్తు చేయడానికి చాలవు; పార్కులు, స్లేగ్రౌండ్లకు ఆరు లక్షలు. విముక్తి పథకం క్రింద మరుగు దొడ్ల నిర్మాణానికి ఆరున్నర లక్షలు కేటాయించారు. గత పదేళ్లనుంచి టౌన్‌లో పార్కుల విషయం పట్టించుకున్న వారేలేరు. బడ్జెట్‌లో నిధులు చూపడం తప్ప వాస్తవంలో చేస్తున్నదేమీ లేదు.

ఒక్క స్వతంత్ర పార్కు మినహా ఇంత పెద్ద నగరంలో చెప్పుకోదగిన పార్క్ లేకపోవడం నెల్లూరీయులు సిగ్గుపడాల్సిన విషయం. అది కూడా ఇటు వెంగళరావు పాపింగ్ క్లాంప్లెక్స్, అటు పాయిబాబా గుడి, ఇంకొక ప్రక్క న్యూ టాకీస్‌ల మధ్య మూసుక పోయింది. మిగిలిన ఒకే ఒక ప్రక్క ఉచ్చల కంపు. పార్కులు, ఖాళీ స్థలాలు, చెట్లు, ఆట స్థలాల వంటి నగర జీవితానికి ఎంత అవసరమో అధికారులకు ఆమాత్రమనే వుండదు. వుంటే పార్కుల నిట్లా పాడు పెట్టరు; పెద్దపెద్ద చెట్లతో నిర్మాణానికి అడ్డంకి అనే సాకుతో కూలద్రోస్తుంటే చూస్తూ వూరుకోరు.

చిత్రసమీక్ష

9 పేజి కొరవ

కుటుంబ కథాచిత్రంగా నిర్మించారు. ఈ కుటుంబ కథా చిత్రంలో మహిళా ప్రాధాన్యత ఎక్కువగా వుంది. అందువల్ల ఈ చిత్రం మహిళలను ఎక్కువగా ఆకర్షించే అవకాశముంది.

ఏమన్నది ఈ ఆమని!

-సురభి నరసింహం

ఏమన్నది, ఏ మన్నది?
ఈ ఆమని ఏమన్నది?
జగమొక శృంగారవనిగ
జనులిల సుమనస్సులుగా
నవ వసంత శోభలతో
ఇవతరించి, పరిమళింప,
ఆనందము, అనురాగము
మనసులందు విలసిల్లగ
కలల పొందున కథలవిందున
కమ్రగీతము పాడమన్నది
జీవితమ్మును మంచి పనులకు
అంకితమ్ముము చేయమన్నది
ఏమన్నది? ఏమన్నది?
ఎలకోయిల కలగితికి?
గళమున నవకళలు వరల
గాన లహరి మది దొరల
ఋతు ధర్మము నెరగి మనుచు
ఋజు మార్గము నెరిగినడచి
మితి మీరని ధరలతోడు
మంచి మంతుల నుడులు వినుచు
ఆది యాశల కొలువు వీడి
మది మాన్యము కొలువుచేసి
సస్యలక్ష్మి నెరుగ చేసి
పాడి పంటల నింటింటను
పరిఢ విల్లచేయుటకై
నరుము కట్టి నరుమన్నది
నవలోకము కనుమన్నది
ఈ ఉగాది శుభోదయమ్ము
ఈ జగన మహోదయమై
'భవ' నామ వత్సరమ్ము
భవ్య భావ సంపదలను
అందివ్వగ వచ్చెనుచు
ఈ ఆమని అనుచున్నది.

కథలో చాలా పాత్రలను సృష్టించారు పరుచూరి బ్రదర్స్. ఆ పాత్రలన్నిటి ప్రాధాన్యతను చక్కగా పెంచారు దర్శకుడు బోయిన సుబ్బారావు. సన్నివేశాలకు అనుగుణంగా పాత్రలను మలిచి చిత్రాన్ని రక్తి కట్టించారు. ఈ పాత్ర పోషణలో నటీనటులు ఎంతో ప్రతిభను చూపారు. శ్రీహరి పాత్రలో సురేష్ ప్రత్యేక ఆకర్షణగా రాణించాడు. పెళ్లి చేసుకోమని శ్రీహరిని వెంటపడి వేధించిన మరదళ్ల పాత్రల్లో వాణీవిశ్వనాథ్, మాలాశ్రీలు కృతి మించారు. వీరి శృంగార చేష్టలు అసభ్యమనిపిస్తాయి. ఈ అసభ్యతకు చాలావరకు పరుచూరి బ్రదర్స్ వ్రాసిన ద్వంద్వార్థపు మాటలు బాధ్యత వహించవలసి వుంది.

మురళీమోహన్ మంచి నటుడు అనే ముద్ర చెరకుండా బలరామయ్య పాత్రను పోషించారు. అతడి పాత్రలో భారతంలో ధర్మరాజు జ్ఞప్తికొస్తారు. భూపతి రాయుడుగా గోకిన రామారావు చూపిన ఉద్యమత్సరాలు అతని నటనకు ప్రతీకలు. ఇతని పాత్ర పోషణలో దుర్యోధనుడు గుర్తుకొస్తాడు. బలరామయ్య తమ్ముడు కృష్ణమూర్తిగా చంద్రమోహన్, ఆయన అత్త భ్రమరాంబగా రాజసులోచన శకునిలా అజ్యం పోస్తూ చిచ్చు రగిలిస్తూ సాగించిన నటన పరాకాష్టనందుకుంది. జయసుధ, లక్ష్మి తోడికోడళ్లుగా బరువు బాధ్యతలు మోస్తూ గొప్పగా నటించారు. తల్లిగా షావుకారు జానకి తలమానికంగా నిలిచింది. జన్మనిచ్చిన తల్లి హృదయం మీద కదం త్రొక్కుడం కొడుకులకు సహజమే! స్తన్యమిచ్చిన తల్లి గుండెల్లో గునపాలు దించడమూ కొడుకుల స్వభావమే! అలాగే జరగటంతో తల్లి ఆత్మహత్య చేసుకుంటుంది. ఈ సన్నివేశంలో జానకి జీవించింది. మిగతా పాత్రధారులంతా ఒకరిని మించి మరొకరు నటించారు. వీరందరి నటనలో దర్శకుడు కనిపిస్తాడు.

దాయాదులు మనస్పర్థలను, ముఖాముఖి పోరాటాలను పటుత్వంగా చూపారు దర్శకుడు. నదీ ప్రవాహం మీద సాగిపోయే లాంచీలపై భారీ ఎత్తున చూపిన పైటింగులు ఒక ప్రత్యేక ఆకర్షణ. ఫైట్ మాస్టర్ విజయన్ పైటింగుల్లో వైవిధ్యం చూపారు. నీళ్లలోకి నిక్కిచూసే నీలాకాశాన్ని, తలలు విరబోసుకొని అందమైన అనుభూతితో నిల్చున్న చెట్లను తలెత్తి ఆశగా ఆకాశానికేసి చూసే కొండలను ప్రతాప్ తన కెమెరాలో మనోజ్ఞంగా బంధించారు. ఎడిటింగ్ చిత్రం ఊపును ముఖ్యంగా పైటింగుల్లో పెంచింది. పైటింగుల్లో రాత్-కోటి నేపథ్య సంగీతం బలంగా వినిపించింది. వేటూరి వ్రాసిన పాటలు, "మొత్తం మీద నిన్నాకట్టుకుంటా, పాలబుగ్గ, చలిగంట, ఈ అడుగులు, చిరంచల్లో చిమచిమ, బ్రహ్మనాయుడి పేరు చెప్పి" ఈ నాలు పల్లవులతో సాగే ఆరు పాటలు రాత్-కోటి సంగీతంలో మాధుర్యం సంతరించుకున్నాయి.

మొత్తం మీద ఈ చిత్రంలో దర్శకుడు బోయిన సుబ్బారావు తన ఉన్నత భవిష్యత్తుకు చక్కని మార్గం ఏర్పరచుకున్నాడు.

గ్రంథసమీక్ష

4 పేజి కొరవ

ప్రతి కథా ఒక మెరుపు. మెరిసేది క్షణమే క్షణక్షణం మెరుస్తాయి. ప్రతిక్షణం గుర్తు కొస్తుంటాయి. అనుభూతిని రేకెత్తిస్తుంటాయి. కర్తవ్యం బోధిస్తాయి. శ్రేయోమార్గాన నడిపిస్తాయి.

మంచిని పెంచేందుకు, సుఖం పంచేందుకు సులువైన, విలువైన తెలుగు పలుకులతో బలమైన భావ కల్పనలతో అక్షరార్చన సాగిస్తున్న ఈ పద్మశ్రీ రచయిత మరిన్నో చురుకైన, కరుకైన కథా రూపాలను మెరిపించగలరనే ఆశకు నిజ నిర్ధారణ గుర్తులుగా నిలుస్తాయి. ఇంతవరకు మహీధర వల్లికొమ్మను వారు ప్రచురించిన వాలుగు కథా సంపుటాలు.

సినిమా

9 పేజి కొరవ

దర్శకత్వం : వి.గోపాల్. "సుబ్బరామిరెడ్డి గారు సెన్సార్ కమిటీలో ఉన్నందున హైదరాబాద్‌లో సెన్సార్ చేయిస్తే బెసొనని విమర్శలొస్తాయేమోనని మద్రాసులో సెన్సార్ చేయించడానికి ప్రత్యేక అనుమతి తీసుకున్నాం. మేలో విడుదలవుతుంది," అన్నారు నిర్మాత సారధి పి.శశిభూషణ్.

ద్వంద్వార్థ సంభాషణలు

హైదరాబాద్‌లో ఇటీవల ఒక వయోవృద్ధుడు, కోడి రామకృష్ణ దగ్గరికి వచ్చి, "ఇదివరకు మీ సినిమాల్లో 'డబుల్ మీనింగ్'లు భలే సరదాగా ఉండేవి. ఈ మధ్య అటాంటివి పెట్టడం లేదేమంది ?"అని అడిగినట్లు కోడి రామకృష్ణ పాత్రికేయుల సమక్షంలో చెప్పారు. అది ఎంత మాత్రం నిజమోగాని, "బిడ్డ ఆకలి తెలిసి అమ్మ అన్నం పెడ్తుంది; ప్రేక్షకుల అభిరుచి తెలిసి మేం చిత్రాలు తీస్తున్నాం." అన్నారు ఒక నిర్మాత! ప్రేక్షకులకు ఏం కావాలో తమకే బాగా తెలుసని నిర్మాతలు పప్పులో కాలు వేస్తున్నారని విడుదలవుతున్న చిత్రాలు చెబుతున్నాయి. ఈ విషయం ఇప్పుడెందుకు వచ్చిందంటే - "పుట్టిన మగాడిగా పుట్టకూడదు" అనే చిత్రంలోని ఈ క్రింది సంభాషణలు చదవడానికి ఎంత జాగుప్సాకరంగా ఉన్నాయో చూడండి.

లక్ష్మీపతి (నరేష్) మొదటి రాత్రి గదిలోకి ప్రవేశించిన లక్ష్మి (ఆమని)తో "నువ్వు చాలా అందంగా ఉన్నావ్" అంటారు.

"నిజంగా! ఐతే, నేను ఎక్కడ అందంగా ఉంటానో చెప్పండి," అంటుంది లక్ష్మి.

"వొడ్డు దగ్గర !" అంటూ లక్ష్మీపతి చూపిస్తారు.

" ఇంకా నయం. అక్కడితో సరిపెట్టారు. ఇంకేదో చెప్పారు కాదు. అమ్మో! మీరేం అమాయకులు కాదు," అంటూ లక్ష్మి, అతని ముక్కు పట్టుకుంటుంది.

ఈ సన్నివేశానికి థియేటర్ తలలు, హర్ష ధ్వానాలతో మార్మోగుతుందని దర్శకుడు బి.వి.రమణారెడ్డి, నిర్మాతలు శ్రీనివాస్ - ఎన్.ఎస్. శ్రీనివాసరెడ్డి అభిప్రాయం ! ఇది హాస్యభరిత చిత్రమట!



బహుముఖ ప్రయోజనకారి! ప్రియా గోల్డ్ OPC 53 గ్రేడ్
తక్కువ ఖర్చు! ఎక్కువ శక్తి



సకల జనావళికి ప్రియా సిమెంట్ వారి
ఉగాది శుభాకాంక్షలు!

సిమెంట్ రంగంలో రారాజు ప్రియా సిమెంట్
భవన నిర్మాణంలో సంచలనం ప్రియా గోల్డ్!

ప్రియా గోల్డ్
OPC 53 గ్రేడ్

మామూలు సిమెంట్ కంటే శక్తివంతమయిన
మొగా సిమెంట్
ప్రపంచ స్థాయిలో నాణ్యతగల
ప్రియా సిమెంట్ వారి
ప్రీమియం ప్రోడక్టు

ప్రియా గోల్డ్ OPC 53 గ్రేడ్

ప్రియా గోల్డ్ నాణ్యతకు... నిదర్శనలు ఇవే...

- ఇందిరా మినీ & పద్మావతి థియేటర్లు
- చిరంజీవి అపార్ట్‌మెంట్స్
- వి.ఆర్. కాలేజీ కొత్త భవనం!
- వెంకటేశ్వర సినిమా హాల్‌లో ప్లాట్స్! మరియు అక్వా కల్చర్ ప్రాజెక్టులో 70% ప్రియా గోల్డు వాడుతున్నారు!

ఎన్నో.. మరెన్నో నిర్మాణాలు! .....



ప్రియా గోల్డు OPC 53 గ్రేడ్ ప్రత్యేకత ఏమిటి?

* 43 గ్రేడ్ సిమెంట్ కంటే 20% తక్కువ వాడవచ్చు!
* సెట్టింగ్ యమస్పీడ్! ఫినిషింగ్ చాలా సుకువు!
* కాంక్రీట్‌లో వుండే ఖాళీలు కూడా భర్తీ చేస్తుంది!
* సంవత్సరంలో జరిగే నిర్మాణం ఆరు నెలల్లో పూర్తి చేయవచ్చు!
* తక్కువ మంది పనివారితో ఎక్కువ పని జరుగుతుంది!

ప్రియా గోల్డు అంటే... పొదుపు! స్పీడ్! మహాశక్తి॥



సిమెంట్ రంగంలో రారాజు..

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్

నెం 2 ఎస్.వి.ఎస్. కాంప్లెక్స్ ఫస్టు ఫ్లోర్,
ఆచారి వీధి, నెహ్రూ విగ్రహం ఎదురుగా, **నెల్లూరు - 3**

సముద్రతీర ప్రాంతమయిన నెల్లూరు కట్టడాలకు ప్రియా గోల్డు వాడండి!
ప్రియా గోల్డ్ లోని సల్ఫేడ్ రెసిస్టెన్స్ వల్ల తుప్పు పట్టదు!!

ఫోన్ నెం: 29814

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,